స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com
PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 76 | మంగళవారం, 4 ఆగస్టు, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 76 | TUESDAY, AUGUST 4, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## పెట్టుబడులతో తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కండి

- ప్రవాస భారతీయులకు భట్టి పిలుపు • బాల్టిమోర్‌లో 19వ ఆట జాతీయ మహాసభల్లో ఉప ముఖ్యమంత్రి ప్రసంగం

2 లో..

## బ్రిజ్‌భూషణ్ నిర్దోషి

- మహిళా రెజ్లర్ల వేధింపుల కేసులో ఆయనపై ఆరోపణలకు ఆధారాల్లేవన్న ఢిల్లీ హైకోర్టు
- ప్రభుత్వం, యంత్రాంగం, వ్యవస్థ మొత్తం ఆయన రక్షణకు పూనుకున్నాయి • తీర్పుపై రెజ్లర్ వినేష్ ఫొగాట్ ఆగ్రహం

2



## బీజేపీ కంచుకోట బద్దలు

- బీహార్‌లోని బాంకీపూర్ అసెంబ్లీలో ప్రశాంత్ కిశోర్ భారీ విజయం
- 19,324 ఓట్ల మెజార్టీతో గెలుపు
- నితిన్ నబీన్ ఖాళీ చేసిన సీట్లో బీజేపీ ఓటమి • మధ్యప్రదేశ్‌లో దాటియాను నిలబెట్టుకున్న కాంగ్రెస్
- గుజరాత్‌లోని మంజల్‌పూర్ మళ్లీ బీజేపీదే

2



## సహజీవనానికి ఆ చట్టం..

- సహజీవనం చేసే జంటలకూ సెక్షన్ 498ఏ వర్తిస్తుంది
- మహిళపై హింసకు పాల్పడిన పురుషుడిని విచారించవచ్చు
- భాగస్వామిని వేధింపులకు గురిచేస్తే చట్టప్రకారం శిక్ష
- సుప్రీంకోర్టు ధర్మాసనం సంచలన తీర్పు

2



# సాగునీటి ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులే లక్ష్యం

- సుప్రీంకోర్టు తీర్పుతో న్యాయపరమైన స్పష్టత • రాష్ట్ర ప్రయోజనాలకు అనుగుణంగా సద్వినియోగం చేసుకోవాలి • పాలమరు-రంగారెడ్డి, సీతారామ సాగర్, డిండి, గౌరవెల్లి ప్రాజెక్టులకు ప్రాధాన్యం • సాధ్యమైనంత వరకు ఆరు నెలల్లో ప్రక్రియ పూర్తిచేయాలని లక్ష్యం
- 60 రోజుల్లో ప్రధాన పరిపాలనా, దరఖాస్తుల ప్రక్రియ పూర్తి • గౌరవెల్లి పంప్‌హౌస్‌ను సర్వసన్నద్ధంగా ఉంచాలి
- అనుమతులు రాగానే సీతారామ సాగర్ పనులు పునఃప్రారంభించాలి • తెలంగాణ ప్రయోజనాల పరిరక్షణకు అంతర్రాష్ట్ర విభాగాన్ని బలోపేతం చేయాలి
- మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి
- పోలవరం బ్యాక్‌వాటర్‌పై ముందస్తు అప్రమత్తత
- అధికారులకు మంత్రి ఉత్తమ్ సూచన




హైదరాబాద్, ఆగస్టు 3 (వార్త వేదిక సూర్య):

రాష్ట్ర సాగునీటి భవిష్యత్తుకు అత్యంత కీలకమైన నాలుగు ప్రధాన ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు సాధించే ప్రక్రియను ఇకపై కాలపరిమితితో కూడిన కార్యాచరణగా ముందుకు తీసుకెళ్లాలని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. పాలమరు'రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, సీతారామ సాగర్, డిండి, గౌరవెల్లి ప్రాజెక్టులను అత్యున్నత ప్రాధాన్య జాబితాలో ఉంచి, సాధ్యమైనంతవరకు ఆరు నెలల్లో ప్రాజెక్టులవారీగా పర్యావరణ అనుమతులు సాధించేందుకు సమగ్ర కార్యాచరణ రూపొందించాలని స్పష్టం చేశారు. పర్యావరణ అనుమతుల ప్రక్రియకు సంబంధించి సుప్రీంకోర్టు ఇటీవల వెలువరించిన తీర్పు న్యాయపరమైన స్పష్టతను కల్పించడంతోపాటు రాష్ట్ర సాగునీటి ప్రాజెక్టుల అనుమతుల సాధనకు కొత్త అవకాశాల ద్వారాలను తెరిచిందని ఆయన పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని పూర్తిస్థాయిలో వినియోగించుకొని కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖతోపాటు సంబంధిత చట్టబద్ధ సంస్థల వద్ద పెండింగ్‌లో ఉన్న ప్రతి అర్హమైన ప్రతిపాదనను వేగంగా ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించారు. సాగునీటి ప్రాజెక్టుల పర్యావరణ అనుమతులు, న్యాయపరమైన అంశాలు, పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావంపై సోమవారం రోజున రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్ష సమావేశానికి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అధ్యక్షత వహించారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీ బలరాం నాయక్ తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. సుప్రీంకోర్టు తాజా తీర్పులో పేర్కొన్న అంశాలను ప్రస్తావించిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, గతంలో చట్టబద్ధంగా పర్యావరణ అనుమతులు పొందిన ప్రాజెక్టులకు ఆ రక్షణ కొనసాగుతుందని తెలిపారు. ఇప్పటికే పరిశీలనలో ఉన్న దరఖాస్తులను సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా పరిష్కరించే అవకాశం ఉందన్నారు. గతంలో తిరస్కరణకు గురైన ప్రతిపాదనలను ప్రాజెక్టులవారీగా సమగ్రంగా పరిశీలించి, సాంకేతిక, విధానపరమైన లోపాలను సరిదిద్దిన అనంతరం చట్టపరంగా అవకాశం ఉన్నచోట తిరిగి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాజెక్టుల పర్యావరణ అనుమతులపై సుదూర ప్రభావం చూపగల ఈ తీర్పు వెలువడటం వెనుక తెలంగాణ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టులకు అనుమతులు సాధించేందుకు నిరంతరంగా సాగించిన న్యాయపోరాటం ఉందని మంత్రి స్పష్టం చేశారు. ఈ తీర్పులోని న్యాయసూత్రాలను లోతుగా అధ్యయనం చేసి, రాష్ట్రంలోని ప్రతి ప్రాజెక్టుకు అవి ఏ విధంగా వర్తిస్తాయో ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. తెలంగాణ సాగునీటి ప్రయోజనాల పరిరక్షణలో అంతర్రాష్ట్ర విభాగం అత్యంత కీలకమని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఆ విభాగాన్ని తగిన సాంకేతిక, పర్యావరణ, న్యాయ నిపుణులతో మరింత బలోపేతం చేయాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం, జాతీయ హరిత ట్రిబ్యునల్?ఎన్‌జీటీ, సుప్రీంకోర్టు, ఇతర న్యాయస్థానాలు, చట్టబద్ధ సంస్థల ముందు తెలంగాణ వాదనను శాస్త్రీయ ఆధారాలు, సమగ్ర పత్రాలతో బలంగా వినిపించే సామర్థ్యాన్ని పెంపొందించాలన్నారు. ప్రాజెక్టుకు సంబంధించిన పూర్తి చరిత్ర అధికారుల వద్ద అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. అసలు పర్యావరణ అనుమతులు, ఆ తర్వాత ప్రాజెక్టు పరిధిలో చోటుచేసుకున్న మార్పులు, రీడిజైన్, విస్తరణ, ప్రాజెక్టు ప్రాంత మార్పు, పెండింగ్ దరఖాస్తులు, న్యాయస్థానాల్లో కొనసాగుతున్న కేసులు, పాటించాల్సిన నిబంధనలు, జరిమానాలు ఉంటే వాటి వివరాలు?ఇలా ప్రతి అంశాన్ని ఒకే సమగ్ర దస్త్రంలో పొందుపరచాలని ఆదేశించారు. పర్యావరణ అనుమతుల సాధనకు మంత్రి దశలవారీ కార్యాచరణను నిర్దేశిరచారు. ప్రతి ప్రాజెక్టుకు ప్రత్యేక నోడల్ అధికారిని నియమించి, అందుబాటులో ఉన్న పత్రాలు, రికార్డులన్నింటినీ ఏడు రోజుల్లో సవికరించాలని ఆదేశించారు. నవీకరించిన పర్యావరణ అధ్యయనాలు, నిబంధనల అమలు నివేదికలు, భూ రికార్డులు, న్యాయపరమైన పత్రాలు, ఇతర అవసరమైన దస్త్రాలను 30 రోజుల్లో సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. ప్రధాన పరిపాలనా ప్రక్రియతోపాటు దరఖాస్తుల తయారీ, పరిశీలన, సమర్పణకు సంబంధించిన దశలను 60 రోజుల్లో పూర్తిచేయాలని సూచించారు. చట్టబద్ధ విధానాలు, సంబంధిత సంస్థల పరిశీలనకు లోబడి సాధ్యమైన ప్రతి ప్రాజెక్టుకు ఆరు నెలల్లో పర్యావరణ మిగతా 2లో..

# డేటా ఆధారిత పాలనకు ప్రాధాన్యం

- డేటా ఆధారిత నిర్ణయాలపై సమీక్ష • అధికారులకు దిశానిర్దేశం చేసిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

అమరావతి, ఆగస్టు 3 (వార్త వేదిక సూర్య):



అన్ని శాఖల్లో డేటా ఆధారిత పాలనకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఆర్‌టీజీఎస్‌లో డేటా ఆధారిత నిర్ణయాలపై సీఎం చంద్రబాబు సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. డేటా డ్రివెన్ మేకింగ్ డెసిషన్‌పై అధికారులకు సీఎం మార్గనిర్దేశర చేశారు. సీఎం సమీక్షకు ఏపీ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి సాయిప్రసాద్, ఐటీ, ఆర్‌టీజీఎస్, వ్యవసాయం, మున్సిపల్, మిగతా 2లో..

# ఏపీ రైతులకు ప్రభుత్వం శుభవార్త

- ఖరీఫ్ పంటల బీమా గడువు పొడిగింపు

అమరావతి, ఆగస్టు 3 (వార్త వేదిక సూర్య):

రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శుభవార్త తెలిపింది. ఖరీఫ్ పంటల బీమా గడువును పొడిగిస్తున్నట్లు ప్రకటించింది. ఖరీఫ్ పంటలకు బీమా నమోదు గడువును మరో 15 రోజులు పొడిగించినట్లు స్పష్టం చేసింది. జులై 31వ తేదీతో ముగియాల్సిన గడువుకు మరో 15 రోజులపాటు అవకాశం కల్పించినట్లు వెల్లడించింది. ప్రకృతి వైపరీత్యాలు, వరదలు, వర్షాభావం వల్ల పంట నష్టాలకు బీమా రక్షణ కల్పిస్తున్నట్లు ఏపీ ప్రభుత్వం స్పష్టం చేసింది. రూ.1 ప్రీమియంతో అన్నదాతలకు పంటల బీమా సౌకర్యం కల్పిస్తున్న ట్లు ఏపీ సర్కార్ వివరించింది. ఇప్పటికి కూడా నమోదు చేసుకోని రైతులు వెంటనే బీ మా నమోదు చేసుకోవాలని సూచిం చింది. సాగు చేసిన ప్రతి ఎకరానికి బీమా నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేసింది. బ్యాంకులు, సీఎస్సీ కేంద్రాలు, రైతు సేవా కేంద్రాలు, ఔఅఎఖ మొబైల్ యాప్‌ల ద్వారా నమోదు చేసుకోవచ్చని ఏపీ ప్రభుత్వం పేర్కొంది.






## ఈయేడు కుంభవృష్టి.. ప్రాణనష్టం తప్పదు

2 లో..

- సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో మాతంగి స్వర్ణలత భవిష్యవాణి • విగ్రహం ప్రతిష్ట చేస్తానని మాటిచ్చి జరిపించడం లేదని ఆగ్రహం

## లాల్‌దర్వాజ బోనాలకు అన్ని ఏర్పాట్లు

2 లో..

- జోగినిలకు ప్రత్యేక గుర్తింపు కార్డులు
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి

# నిరుద్యోగులను మోసం చేసిన రేవంత్

- ఉద్యోగాల భర్తీ పేరుతో ఆటలాడుకున్నారు • నిరుద్యోగ నియామకాలు, భృతి హామీల విస్మరణ
- యువత ఆందోళనలను పట్టించుకోని కాంగ్రెస్ • మీడియా సమావేశంలో మండిపడ్డ బీఆర్ఎస్ నేత కేటీఆర్

హైదరాబాద్, ఆగస్టు 3 (వార్త వేదిక సూర్య):

రాష్ట్రంలో నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్ రెడ్డి పూర్తిగా విస్మరించారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. యూత్ డిక్లరేషన్ పేరిట ప్రచారంతో కాంగ్రెస్ ఊదరగొట్టిందని విమర్శించారు. జాబ్‌లు భర్తీ చేయకపోవడంతో ఓ యువకుడు ఆత్మహత్యా యత్నానికి పాల్పడ్డాడని తెలిపారు. ఈ మేరకు సోమవారం పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో కేటీఆర్ విడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో 20వేల పోలీసు ఉద్యోగాల ఖాళీలు ఉంటే.. 7వేల పోస్టులకే నోటిఫికేషన్ ఇవ్వడమేంటన్నారు. ఉద్యోగాలు అడిగితే ఎండ్రిన్ తాగి చావాలని.. ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్లను క్రిమినల్ వేస్ట్ అని సీఎం అంటున్నారు. ముఖ్యమంత్రి బాధ్యత లేకుండా మాట్లాడు తున్నారని మండిపడ్డారు. సీఎం వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ స్పందించరా..? యూత్ డిక్లరేషన్‌లో కాంగ్రెస్ 24 హామీలు ఇచ్చి ఒక్కటైనా నెరవేర్చిందా..? అత్యధిక క్రిమినల్ కేసులు ఉన్న రేవంత్‌రెడ్డే క్రిమినల్ వేస్ట్ అంటూ విమర్శలు గుప్పించారుఉ. సీఎం రేవంత్ రెడ్డి ఏం చదివారో కూడా నాకు డౌటే. ఆయన ఎన్నికల నామినేషన్ పత్రం సొంతంగా నింపుకోగలరా?. ఆయన ఒక్క ఇంటర్వ్యూకైనా వెళ్లారా..?' అని కేటీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో యువత తీవ్ర నిరాశలో ఉందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఉద్యోగ హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయలేదని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలోని యువత ఒక రకమైన నిర్వేదంలో ఉందన్నారు. దేశ రాజకీయాలను గమనిస్తున్న ప్రతి ఒక్కరికి మిగతా 2లో..




# విరిసిన భారతీయం

- ఆకట్టుకున్న చారిత్రక, సాంస్కృతిక ప్రదర్శనలు • గ్లాస్గో కామన్వెల్త్ ముగింపు వేడుకలు • '2030' బ్యాటన్ అందుకున్న నీరజ్, ఉష

గ్లాస్గో: పదకొండు రోజులపాటు క్రీడాభిమానులను అలరించిన గ్లాస్గో కామన్వెల్త్ గేమ్స్ అట్టహాసంగా ముగిశాయి. ఆదివారం అర్ధరాత్రి ఓవో హైడ్రో స్టేడియంలో ది వరల్డ్ వన్ ఫ్యామిలీ (వసుధైక కుటుంబం) పేరిట వైభవంగా జరిగిన ఈ వేడుకల్లో భారతీయ సాంస్కృతిక నృత్య రూపకాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా 2030 కామన్వెల్త్ శతాబ్ది ఉత్సవాలకు ఆతిథ్యమివ్వనున్న భారత్‌కు లాంఛనంగా గేమ్స్ పతాకాన్ని అందించారు. కింగ్ చార్లెస్ 3 తరపున హాజరైన ప్రిన్స్ ఎడ్వర్డ్ ఈ క్రీడలు ముగిసినట్టు ప్రకటించి, నాలుగేళ్ల తర్వాత అథ్లెట్లను అహ్మదాబాద్‌కు రావాల్సిందిగా ఆహ్వానించారు. అంతకుముందు సంగీతం, నృత్యం, పురాతన కథలు, మిగతా 2లో..

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి:2 | సంచిక: 76
మంగళవారం
4 ఆగస్టు, 2026

## డేటా ఆధారిత పాలనకు ప్రాధాన్యం

(మొదటి పేజీ తరువాయి)

సంక్షేమ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. రియల్ టైమ్ గవర్నెన్స్ వ్యవస్థ పనితీరుపై ముఖ్యమంత్రి సవిక్షించారు. ఆర్‌టీజీ ద్వారా పాలన మరింత సమర్థవంతంగా, సులభంగా ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రభుత్వ నిర్ణయాలతో డేటా వినియోగాన్ని పెంచాలని ఆదేశించారు. ఆయా శాఖల వారీగా డేటా సమన్వయంపై అధికారులతో సీఎం చంద్రబాబు చర్చించారు. ఇకపోతే కేంద్రప్రభుత్వం రాష్ట్రానికి సకాలంలో పన్నుల వాటా కేటాయిస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. కేంద్ర సహకారంతో ఏపీలో అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. అదనపు పన్నుల వాటా కేటాయింపుపై ప్రధానమంత్రి నరేంద్రమోదీకి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు తెలిపారు. సాధారణంగా ప్రతి నెలా 10వ తేదీన విడుదలయ్యే పన్నుల వాటాతో పాటు అదనంగా రూ.4,597 కోట్ల పన్నుల వాటా కేటాయించారని వెల్లడించారు. రాష్ట్ర పన్నుల వాటాను కేంద్రప్రభుత్వం సకాలంలో కేటాయించడంతో రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలకు మరింత బలం చేకూరుస్తుందని ముఖ్యమంత్రి తెలిపారు. అదనపు పన్నుల వాటా విడుదలతో ఏపీలో అభివృద్ధి కార్యక్రమాల అమలు మరింత వేగవంతం అవుతున్నాయని ఉద్ఘాటించారు. కేంద్రప్రభుత్వం ఏపీ అభివృద్ధికి నిరంతరం అందిస్తున్న సహకారం రాష్ట్ర పురోగతికి ఎంతగానో దోహదపడుతోందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

## ఈయేడు కుంభవృష్టి.. ప్రాణనష్టం తప్పదు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో మాతంగి స్వర్ణలత భవిష్యవాణి(రంగం) వినిపించారు. మీరెవరూ నేను చెప్పింది ఏదీ ఆచరించడం లేదంటూ మాతంగి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడకు నేను సంతోషంగా రాలేదు.. క్రోధంతో వచ్చానని అన్నారు. మీ ప్రశ్నలకు ఎందుకు సమాధానం చెప్పాలని నిలదీశారు. నా విగ్రహం ప్రతిష్ఠ చేస్తానని మాట ఇచ్చి జరిపించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ఆపద వచ్చినా.. ప్రమాదం వచ్చినా కాపాడుతున్నానని మాతంగి స్వర్ణలత తెలిపారు. కానీ విరు చేసే చర్యలే నాకు ఆగ్రహం తెప్పిస్తుందని అన్నారు. వావివరసలు లేకుండా ఘోరాలు జరుగుతున్నాయని.. అలాంటి వారిని వదిలిపెట్టనని అన్నారు. వారిని పాదాల కింద నలిపేస్తానని అన్నారు. ఈ ఏడాది ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మాతంగి భవిష్యవాణిలో చెప్పారు.ఈ ఏడాది కుంభవర్షాలు ఉన్నాయని తెలిపారు. అగ్నిప్రమాదాలు కూడా పొంచి ఉన్నాయని చెప్పారు. ఈ ఏడాది ప్రాణనష్టం భారీగా జరుగుతుందని అన్నారు. కాబట్టి జాగ్రత్తగా ఉండాలని సూచించారు. కొంతమంది కళ్లు నెత్తికెక్కి ప్రవర్తిస్తున్నారని మాతంగి స్వర్ణలత ఆగ్రహం వ్యక్తం చేశారు. వారి ప్రవర్తన తనకు సంతోషం కలిగించడం లేదని తెలిపారు. సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి బోనాల జాతర చివరి ఘట్టానికి చేరుకుంది. ఈ ఉత్సవాల్లో భాగంగా రంగం భవిష్యవాణిని మాతంగి స్వర్ణలత వినిపించారు. తాను సంతోషంగా లేనని.. క్రోధంతో వచ్చానని భవిష్యవాణిలో చెప్పారు. ఈ ఏడాది కుంభవృష్టి ఉంది. వర్షాల్లో ప్రజలు కొట్టుకుపోయే పరిస్థితి ఉంది. రంగం భవిష్యవాణితో ఈ బోనాల జాతర ముగియనుంది. ఈ నేపథ్యంలో భక్తులు భారీ సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. రంగం అనంతరం అమ్మవారిని అంబారీపై ఊరేగించనున్నారు.

## లాల్‌దర్వాజ బోనాలకు అన్ని ఏర్పాట్లు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):

లాల్‌దర్వాజా సింహవాహిని మహంకాళి బోనాల సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక ప్రకటనలు చేశారు. జోగినిలకు ప్రత్యేక గుర్తింపు, గుర్తింపు కార్డుల జారీతో పాటు భవిష్యత్తులో వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వం అన్నివిధాలా అండగా ఉంటుందని హావి ఇచ్చారు. ఈ రోజు తెలంగాణ ప్రజలందరికీ శుభదినమని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురిసి ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల జాతర కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ఈసారి భక్తులు భారీ సంఖ్యలో తరలిరావడంతో కొంత ఒత్తిడి ఏర్పడినా, దర్శనాలు సజావుగా జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేశారని చెప్పారు. జోగినిలకు ప్రత్యేక గుర్తింపు కల్పించాలని వారు కోరిన విషయాన్ని ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని మంత్రి వెల్లడించారు. భవిష్యత్తులో జోగినిలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని, వారికి గుర్తింపు కార్డులు జారీ చేసే అంశాన్ని పరిశీలిస్తున్నామని చెప్పారు.

# సాగునీటి ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

అనుమతులు సాధించడమే ప్రభుత్వ లక్ష్యమని ప్రకటించారు. ప్రాజెక్టుల పురోగతిపై ప్రతి వారం నివేదిక సమర్పించాలని, ప్రతి నెలా ఉన్నతస్థాయిలో సవిక్ష నిర్వహిస్తామని తెలిపారు. నిర్ణీత గడువుల అమలులో అలసత్వం, నిర్లక్ష్యానికి ఏమాత్రం తావులేదని స్పష్టం చేశారు. ర్యావరణ ప్రభావ అధ్యయనాలు, పునరావాస?పునర్నిర్మాణ ప్రణాళికలు, అటవీ అనుమతుల దస్త్రాలు, భూసేకరణ రికార్డులు, న్యాయస్థానాల్లో దాఖలు చేయాల్సిన కౌంటర్ అఫిడవిట్ల తయారీలో ఏ చిన్న లోపం ఉన్నా మొత్తం అనుమతుల ప్రక్రియ ఆలస్యమయ్యే ప్రమాదం ఉంటుందని హెచ్చరించారు. అందువల్ల ప్రతి పత్రం సాంకేతికంగా, న్యాయపరంగా లోపరహితంగా ఉండేలా చూడాలని సూచించారు. ప్రాజెక్టు డిజైన్లలో గణనీయమైన మార్పులు చేపట్టే ముందే పర్యావరణ, అటవీ, పునరావాసం, భూసేకరణ, పరిహారం తదితర అంశాలను పరిష్కరించాలని మంత్రి స్పష్టం చేశారు. నిబంధనలను ముందుగానే పాటించడం ద్వారా న్యాయపరమైన వివాదాలను నివారించవచ్చని, అదే సమయంలో రైతులు, భూ యజమానులు, ప్రాజెక్టు ప్రభావిత కుటుంబాల న్యాయబద్ధమైన ప్రయోజనాలను పరిరక్షించవచ్చని పేర్కొన్నారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ఎంత ముఖ్యమో, వాటి పరిధిలో భూములు, జీవనోపాధి కోల్పోతున్న కుటుంబాలకు న్యాయం చేయడం కూడా అంతే ముఖ్యమని తెలిపారు. అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, సామాజిక న్యాయం?ఈ మడింటి మధ్య సమతుల్యత ఉండేలా ప్రాజెక్టుల కార్యాచరణ కొనసాగాలని సూచించారు.

గౌరవెల్లి ప్రాజెక్టును ప్రత్యేకంగా సవిక్షించిన ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పంప్‌హౌస్‌ను పూర్తిస్థాయిలో నిర్వహణకు సిద్ధంగా ఉంచేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని ఇంజినీర్లను ఆదేశించారు. పంపులను వినియోగంలోకి తీసుకొచ్చే సమయానికి ఎలాంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ముందుగానే తనిఖీలు, పరీక్షలు, అవసరమైన మరమ్మతులు పూర్తి చేయాలని సూచించారు. నిర్దేశిత ప్రామాణిక నిర్వహణ విధానాలను?ఎసఓపీలను?కచ్చితంగా అమలు చేయాలన్నారు. ప్రాజెక్టు ఎడమ, కుడి కాలువ వ్యవస్థలను ఇంజినీరింగ్ బృందాలు సమగ్రంగా పరిశీలించాలని ఆదేశించారు. నీటి స్వేచ్ఛాయుత ప్రవాహానికి అడ్డుగా ఉన్న అవరోధాలను గుర్తించి, అత్యవసర పనులకు అంచనాలు సిద్ధం చేయాలని చెప్పారు. అసంపూర్తిగా ఉన్న కాలువ తవ్వకాలు, గట్ల తొలగింపు లేదా కొత్త అవసరాలు, నీటి విడుదల కేంద్రాలు, గ్రామాల మధ్య అనుసంధానం, రహదారి క్రాసింగ్‌లు, ప్రజల రాకపోకలకు అవసరమైన వంతెనలు తదితర అంశాలన్నింటినీ ఈ తనిఖీల పరిధిలోకి తీసుకురావాలని సూచించారు. ప్రస్తుతం ప్రధాన ప్రాధాన్యం అత్యంత కీలకమైన అవరోధాలను తొలగించి, సాధ్యమైనంత త్వరగా నీటిని తరలించగల సామర్థ్యంతో ప్రధాన కాలువల వ్యవస్థను సిద్ధం చేయడమేనని మంత్రి స్పష్టం చేశారు. సీతారామ సాగర్ ప్రాజెక్టుకు అవసరమైన అధ్యయనాలు, పర్యావరణ పత్రాలను ఏమాత్రం ఆలస్యం లేకుండా నవీకరించాలని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. సంబంధిత అనుమతి లేదా న్యాయపరమైన ఆమోదం లభించిన వెంటనే పనులను పునఃప్రారంభించేందుకు వీలుగా చేపట్టాల్సిన ప్యాకేజీలకు సంబంధించిన ఇంజినీరింగ్ ప్రణాళికలు, అంచనాలు, టెండర్ పత్రాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని చెప్పారు. అనుమతులు వచ్చిన తర్వాత మళ్లీ సన్నాహాల పేరుతో సమయం వృథా కాకూడదని స్పష్టం చేశారు. పాలమరు'రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, డిండి ప్రాజెక్టుల పర్యావరణ అనుమతుల విషయంలోనూ ఇదే స్థాయి అత్యవసరతతో వ్యవహరించాలని సూచించారు. ప్రతి ప్రాజెక్టుకు ప్రత్యేక అధికారుల బృందం ఉండాలని, ఆ బృందం పత్రాల తయారీ, కేంద్ర ప్రభుత్వ విభాగాలతో సమన్వయం, దరఖాస్తుల పురోగతి, పెండింగ్ న్యాయ వ్యవహారాలపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. సాగునీటి ప్రాజెక్టులకు సంబంధించిన ఎన్‌జీటీ, సుప్రీంకోర్టు కేసుల విషయంలో రాష్ట్ర న్యాయ సలహాదారులు, అదనపు అడ్వకేట్ జనరల్, సీనియర్ న్యాయవాదులతో శాఖాధికారులు సన్నిహిత సమన్వయంతో పనిచేయాలని మంత్రి ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న ప్రతి పర్యావరణ కేసును విడివిడిగా సవిక్షించి, నిబంధనల అమలు నివేదికలు, సాంకేతిక రికార్డులు, పర్యావరణ అధ్యయనాలు, కౌంటర్ అఫిడవిట్లను ముందుగానే సిద్ధం చేయాలన్నారు. న్యాయస్థానంలో కేసు విచారణకు వచ్చిన తర్వాత హడావుడిగా సమాచారం సేకరించే పరిస్థితి ఉండకూడదని స్పష్టం చేశారు. పర్యావరణ అనుమతుల సాధన కోసం రాష్ట్ర బృందానికి నాయకత్వం వహిస్తున్న న్యాయవాది శ్రవణ్‌కుమార్ ఈ సందర్భంగా వివిధ కేసుల ప్రస్తుత స్థితి, సుప్రీంకోర్టు తాజా తీర్పు వల్ల ఏర్పడనున్న న్యాయపరమైన పరిణామాలను సమావేశానికి వివరించారు. సుప్రీంకోర్టు నిర్దేశించిన సూత్రాలు, అనంతరం కేంద్ర ప్రభుత్వం జారీచేసే మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రాజెక్టులవారీ కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి న్యాయబృందం, శాఖాధికారులను ఆదేశించారు.



### పోలవరం బ్యాక్‌వాటర్‌పై ముందస్తు అప్రమత్తత: మంత్రి ఉత్తమ్ సూచన

పోలవరం ప్రాజెక్టు బ్యాక్‌వాటర్ కారణంగా తెలంగాణలోని ప్రాంతాలపై పడే సంభావ్య ప్రభావాన్ని కూడా సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ విస్తృతంగా సవిక్షించారు. భూములు, గ్రామాలు, నివాస ప్రాంతాలు, ప్రజా మౌలిక వసతులు, ఇతర ఆస్తులు ఎంతవరకు ముంపునకు లేదా బ్యాక్‌వాటర్ ప్రభావానికి గురయ్యే అవకాశం ఉందో నిర్ధారించేందుకు శాస్త్రీయ అధ్యయనం చేపట్టాలని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు.'లంగాణ వాదన కేవలం అంచనాలపై కాకుండా విశ్వసనీయమైన క్షేత్రస్థాయి సమాచారం, సాంకేతిక అధ్యయనాలు, సమగ్ర ఆర్థిక అంచనాలపై ఆధారపడి ఉండాలని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం, పోలవరం ప్రాజెక్టు అథారిటీ, సంబంధిత ఇతర సంస్థల వద్ద రాష్ట్ర ప్రయోజనాలను దృఢంగా వినిపించాలని సూచించారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయి పూర్తిస్థాయిలో వినియోగంలోకి వచ్చేలోపే ఉమ్మడి ఖమ్మం జిల్లాపై బ్యాక్‌వాటర్ ప్రభావం ఎంతవరకు ఉంటుందో తెలంగాణ ప్రభుత్వం స్పష్టంగా అంచనా వేసి, సంబంధిత సంస్థల ముందు ఉంచాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. పోలవరం ముంపు లేదా బ్యాక్‌వాటర్ ప్రభావంతో నష్టపోయే భూములు, మౌలిక వసతులు, ఇతర ఆస్తులకు పరిహారం చెల్లించాల్సిన బాధ్యత సంబంధిత కేంద్ర సంస్థలదేనని సమావేశంలో స్పష్టం చేశారు. శాఖల మధ్య సమన్వయ సమావేశాలు నిర్వహించి, పెండింగ్ అంచనాలను త్వరగా పూర్తి చేసి, తెలంగాణకు సంబంధించిన పరిహార దావాలను అధికారికంగా సమర్థ సంస్థల ముందు ఉంచాలని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశించారు. సమావేశంలో ఇంజినీర్'ఇన్'చీఫ్ (జనరల్) ఓ.వీ. రమేష్‌బాబు, జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్, ఇంజినీర్'ఇన్'చీఫ్ (అడ్మిన్) పి.శ్రీనివాస్, ఇంజినీర్'ఇన్'చీఫ్ (ఆపరేషన్స్ అండ్ మెయింటెనెన్స్) ఆర్.మధుసూదన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులను మోసం చేసిన రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

ఈ విషయం అర్థమవుతోందని.. ఎన్నికల సమయంలో యువతను వాడుకోవడం కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు అలవాటుగా మారిందన్నారు. అసెంబ్లీలో ప్రభుత్వం విడుదల చేసిన జాబ్ క్యాలెండర్ ను ప్రస్తావిస్తూ.. రెండేళ్ల క్రితం కూడా ఉద్యోగాల భర్తీపై హావిలు ఇచ్చారని గుర్తు చేశారు. ప్రచార సభల్లో ఇచ్చిన హావిలకు విలువ లేకపోయినా, కనీసం శాసనసభలో ఇచ్చిన మాటకైనా విలువ ఉండాలని అన్నారు. ఇటీవల ఖమ్మంలో వేణు అనే విద్యార్థి ఆత్మహత్యాయత్నం చేసుకున్న ఘటనను ప్రస్తావించిన కేటీఆర్.. అతడు రాసిన సూసైడ్ నోట్‌లో రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు చేరే వరకు షేర్ చేయాలని పేర్కొన్న విషయాన్ని గుర్తు చేశారు. ఆ లేఖలో తమను కూడా ప్రస్తావించారని, అయితే అది సాధారణ సూసైడ్ నోట్ కాదని, కాంగ్రెస్ ప్రభుత్వంపై రాసిన చార్జ్‌షీట్‌లాంటిదని అన్నారు. అశోక్‌నగర్‌లో రాహుల్ గాంధీ ఇచ్చిన ఉద్యోగ హావిలను గుర్తు చేస్తూ.. ఉద్యోగాలు ఇవ్వకపోతే రాహుల్ గాంధీ ఇప్పుడు తెలంగాణకు ఎందుకు రావడం లేదు.? ఎక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందో అక్కడికి వెళ్లరు.. కానీ తమ ప్రభుత్వం లేని రాష్ట్రాల్లో మాత్రం రాజ్యాంగ పుస్తకం పట్టుకుని తిరుగుతారంటూ విమర్శించారు. చివరగా ఉద్యోగాల భర్తీ, నిరుద్యోగుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హావిలను వెంటనే అమలు చేయాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. విడియా సమావేశంలో మాజీమంత్రి జగదీశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విరిసిన భారతీయం..

(మొదటి పేజీ తరువాయి)

సంప్రదాయాలతో భారత దేశ ఉజ్వల సంస్కృతిని చాటేలా ప్రదర్శనలు జరిగాయి. అలాగే ఇండో-స్కాటిష్ కు చెందిన సంగీతకారులు, నృత్యకారులు కలిసి చేసిన జుగల్‌బందీ ఆకర్షణగా నిలిచింది. పాటల జోరు.. నృత్యాల హోరు: ముగింపు వేడుకల్లో మొదట స్కాట్లాండ్, ఆస్ట్రేలియాకు చెందిన ప్రఖ్యాత గాయకులు క్యామీ బార్నెస్, డెల్టా గుడ్రెమ్ తమ పాటలతో హుషారెత్తించారు. అనంతరం ఆయా దేశాల నుంచి ఫ్లాగ్ బేరర్స్ తమ జాతీయ పతాకాలతో స్టేడియంలోకి వచ్చారు. భారత్ తరపున బాక్సర్ జాస్మిన్ లంబోరియా త్రివర్ణ పతాకధారిగా వ్యవహరించింది. ఆఖర్లో 2030 ఆతిథ్య అహ్మదాబాద్ పేరును చూపారు. ఈ సమయంలో కామన్వెల్త్ గేమ్స్ పతాకాన్ని కిందికి దించి అధికారికంగా భారత్‌కు అందించారు. అనంతరం భారత క్లాసికల్, జానపద సంప్రదాయాల సమ్మేళనంగా సాగిన నృత్య ప్రదర్శనకు మాజీ మిస్ వరల్డ్ మానుషి చిల్లర్ నాయకత్వం వహించింది. గాయకుడు శంకర్ మహదేవన్ ఆలపించిన వందేమాతర గీతం హృదయాలను తాకింది. అలాగే భారత దేశ పరిణామక్రమాన్ని చాటేలా తయారుచేసిన వీడియో ఆసక్తిని రేకెత్తించింది. చారిత్రక కట్టడాలు, సంస్కృతీ సంప్రదాయాలు, గుజరాత్ వారసత్వం నుంచి ఆధునిక క్రీడా విజయాల వరకు ఇందులో చూపారు. సింగర్ మహదేవన్ తన కుమారుడు, సోదరుడితో కలిసి భాగ్ మిల్కా భాగ్ గీతాన్ని ఆలపించి ప్రేక్షకుల హుషారును పెంచాడు. ఆ తర్వాత సింగర్ భూమి త్రివేది కూడా తనతో చేరి లెహ్రా దో, సబ్‌సే ఆగే హోంగే హిందుస్తానీ లాంటి గీతాలతో ఉర్రూతలూగించారు. ఇక ప్రిన్స్ ఎడ్వర్డ్ ముగింపు ప్రసంగంలో తమ విజయాలతో లక్షలాది మందికి స్ఫూర్తినిచ్చినందుకు అథ్లెట్లకు కృతజ్ఞతలు తెలిపి గేమ్స్ ముగిసినట్టుగా ప్రకటించారు.

### అహ్మదాబాద్ క్రీడల కౌంట్‌డౌన్ మొదలు

ముగింపు వేడుకల సందర్భంగా తదుపరి క్రీడల కోసం కామన్వెల్త్ గేమ్స్ బ్యాటన్‌ను భారత్‌కు అప్పగించారు. ఈ అధికారిక బదిలీలో భాగంగా మార్చ్‌పాస్ట్ ద్వారా తీసుకువచ్చిన గేమ్స్ పతాకాన్ని కామన్వెల్త్ స్పోర్ట్స్ ప్రెసిడెంట్ డాక్టర్ డొనాల్డ్ రుకారె.. మొదట జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రాకు అందించాడు. ఆ తర్వాత చోప్రా భారత ఒలింపిక్ సంఘం చీఫ్ పీటీ ఉషకు అందజేశాడు. ఆమె గుజరాత్ ఉప ముఖ్యమంత్రి హర్ష్ సంఘవికి పతాకాన్ని అందించడంతో.. 2030లో అహ్మదాబాద్ వేదికగా జరిగే గేమ్స్‌కు కౌంట్‌డౌన్ మొదలైంది.

# పెట్టుబడులతో అభివృద్ధిలో భాగస్వాములు కండి

హైదరాబాద్, ఆగస్టు 3 (వార్తా వేదిక సూర్య):

ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రవాస భారతీయులు తమ విజ్ఞానం, అనుభవాన్ని పుట్టిన గడ్డ అభివృద్ధికి వినియోగించాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. అమెరికాలోని మేరీల్యాండ్ రాష్ట్రం బాల్టిమోర్‌లో జరిగిన 19వ ఆట జాతీయ మహాసభలకు ముఖ్య అతిథిగా హాజరైన ఆయన, తెలంగాణను ప్రపంచ స్థాయి ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. తెలంగాణను 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్న భట్టి, రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రవాసులు ముందుకు రావాలని కోరారు. పెట్టుబడిదారులకు సింగిల్ విండో విధానంలో వేగంగా అనుమతులు మంజూరు చేస్తామని, పారిశ్రామిక, సామాజిక రంగాల్లో చేపట్టే ప్రతి కార్యక్రమానికి ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో మూసీ నది పునరుజ్జీవనం, రీజినల్ రింగ్ రోడ్, 36 రేడియల్ రోడ్లు, ఫ్యూచర్ సిటీ వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులను వేగంగా అమలు చేస్తున్నామని తెలిపారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా 100 నియోజకవర్గాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలంగాణ ప్రవాసులు, వారి కుటుంబాల సమస్యల పరిష్కారం కోసం చట్టబద్ధ హోదా కలిగిన ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేసే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని భట్టి తెలిపారు. ప్రవాసులు లేదా రాష్ట్రంలో ఉన్న వారి కుటుంబ సభ్యులు ఎదుర్కొనే సమస్యలను వేగంగా పరిష్కరించే విధంగా ఈ వ్యవస్థ పనిచేస్తుందని చెప్పారు. తెలంగాణలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ప్రక్రియ కొనసాగుతోందని గుర్తు చేసిన ఉప ముఖ్యమంత్రి, విదేశాల్లో ఉన్న తెలంగాణ వాసులంతా ఆన్‌లైన్ ద్వారా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రవాస భారతీయులు భాగస్వాములు కావాలని, పుట్టిన గడ్డకు రుణం తీర్చుకునే సమయం ఇదేనని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు.

# బ్రిజ్‌భూషణ్ నిర్దోషి

(మొదటి పేజీ తరువాయి)

న్యూఢిల్లీ: మహిళా రెజ్లర్లు చేసిన లైంగిక వేధింపుల ఆరోపణల కేసులో భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ) మాజీ అధ్యక్షుడు, బీజేపీ మాజీ ఎంపీ బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌కు ఢిల్లీ కోర్టులో ఊరట దక్కింది. ఈ కేసులో ఆయనను నిర్దోషిగా ప్రకటిస్తూ రౌజ్ అవెన్యూ కోర్టు అదనపు ప్రధాన న్యాయమూర్తి అశ్విని పన్వార్ సోమవారం తీర్పు వెలువరించారు. ఈ కేసులో మరో నిందితుడైన డబ్ల్యూఎఫ్ఐ మాజీ సహాయ కార్యదర్శి వినోద్ తోమర్‌ను కూడా కోర్టు నిర్దోషిగా ప్రకటించింది. సరైన సాక్ష్యాధారాలు లేకపోవడం, బాధితులు ఇచ్చిన వాంగ్మూలాల్లో వ్యత్యాసం కారణంగా కోర్టు ఈ కేసును కొట్టేసింది. ఆరుగురు మహిళా రెజ్లర్లు చేసిన ఫిర్యాదుల ఆధారంగా బ్రిజ్‌భూషణ్‌పై ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేశారు. అనంతరం 2023 జూన్ 15న మహిళల గౌరవానికి భంగం కలిగించడం, లైంగిక వేధింపులు, బెదిరింపులకు పాల్పడినట్లు పలు సెక్షన్ల కింద ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. 2024 మే 10న ట్రయల్ కోర్టు ఐదుగురు మహిళా రెజ్లర్లకు సంబంధించిన ఆరోపణలపై బ్రిజ్‌భూషణ్‌పై అభియోగాలు నమోదు చేసింది. ఇద్దరు రెజ్లర్లను బెదిరించిన ఆరోపణలపైనా విచారణ కొనసాగింది. అలాగే ఒక మైనర్ రెజ్లర్ కూడా ఆరోపణలు చేసినప్పటికీ, అనంతరం ఆమె ఫిర్యాదును ఉపసంహరించుకోవడంతో పోక్సో చట్టం కింద నమోదైన కేసును పోలీసులు రద్దు చేశారు. తాజా తీర్పుతో బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్, వినోద్ తోమర్ ఇద్దరూ ఈ కేసులో నిర్దోషులుగా విడుదలయ్యారు. సరైన సాక్ష్యాధారాలు లేకపోవడం, బాధితులు ఇచ్చిన వాంగ్మూలాల్లో వ్యత్యాసం కారణంగా కోర్టు ఈ కేసును కొట్టివేసింది.2016'2019 మధ్య కాలంలో తాము లైంగిక వేధింపులు ఎదుర్కొన్నామంటూ 2023లో మహిళా రెజ్లర్లు ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసనలు చేపట్టడం అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనమైంది. నాటి సమాఖ్య అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ , ఇతర సభ్యులపై వారు ఈ ఆరోపణలు చేశారు. ఈ నిరసనల్లో స్టార్ రెజ్లర్లు వినేశ్ ఫొగాట్, సాక్షి మాలిక్, బజరంగ్ పునియా తదితరులు పాల్గొన్నారు. కేంద్రం జోక్యంతో వారు మధ్యలో నిరసనలు విరమించారు. అయితే తగిన చర్యలు తీసుకోవట్లేదని ఆరోపిస్తూ ఆరుగురు రెజ్లర్లు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. మరోసారి నిరసనలు ప్రారంభమయ్యాయి. అందులో భాగంగా పార్లమెంట్ కొత్త భవనంవైపు మార్చ్ చేపట్టగా.. వారిని పోలీసులు అడ్డుకోవడం, వారిని ఈడ్చుకెళ్లిన దృశ్యాలు వైరల్ అయ్యాయి. అంతర్జాతీయ ఒలింపిక్ కమిటీ కూడా తీవ్రంగా స్పందించింది. ఆరుగురు మహిళా రెజ్లర్లు చేసిన ఫిర్యాదు ఆధారంగా బ్రిజ్‌భూషణ్‌పై కేసు నమోదైంది. పోలీసులు అభియోగాలు దాఖలు చేశారు. ఆ ఆరుగురిలో వినేశ్ ఫొగాట్ కూడా ఉన్నారు. ఆ విషయాన్ని మడు నెలల క్రితం ఆమె వెల్లడించారు. లైంగిక వేధింపుల బాధితుల గుర్తింపును పరిరక్షించేలా సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాలకు అనుగుణంగా ఇంతకాలం తన గుర్తింపును బయటపెట్టలేదని వెల్లడించారు. అంతకుముందు మైనర్ రెజ్లర్ ఒకరు తాను చేసిన ఆరోపణలను వెనక్కి తీసుకోవడంతో పోక్సో కేసులో సింగ్ ఇప్పటికే నిర్దోషిగా తేలారు. ఇక నేటి తీర్పుతో ఆయనపై క్రిమినల్ విచారణ ముగిసినట్లయింది. తొలినుంచి బ్రిజ్ భూషణ్ తనపై వచ్చిన ఆరోపణలను తోసిపుచ్చారు. ఆ ఆరోపణలు నిజమని తేలితే.. నేను ఉరివేసుకుంటానని తొలిరోజే చెప్పాను. నేడు నేను నిర్దోషిగా తేలినందుకు ఎంతోసంతోషంగా ఉందని తీర్పు అనంతరం సింగ్ వ్యాఖ్యానించారు.

## బీజేపీ కంచుకోట బద్దలు

పాట్నా, ఆగస్టు 3: బిహార్‌లో సరికొత్త రాజకీయం ఆవిష్కృతం అయ్యింది. అలాగే బిజెపికి అతిపెద్ద షాక్ తగిలింది. బంకీపూర్ శాసనసభ ఉపఎన్నికలో జన్ సురాజ్ పార్టీ అధినేత ప్రశాంత్ కిశోర్ సంచలన విజయం సాధించారు. గత 30 ఏళ్లుగా బిజెపికి కంచుకోటగా ఉన్న ఈ నియోజకవర్గంలో పీకే గెలుపు జెండా ఎగరేశారు. ప్రశాంత్ కిశోర్ తన సవిప బీజేపీ అభ్యర్థి నీరజ్ సిన్హాపై 18,953 ఓట్ల భారీ తేడాతో ఘన విజయం సాధించారు. ఉదయం కౌంటింగ్ మొదలైనప్పటి నుంచీ బీజేపీ నేత నీరజ్ కుమార్ కంటే ముందంజలో ఉన్న ప్రశాంత్ కిశోర్ ఒక్కో రౌండ్ ముగిసేసరికి తన ఆధిక్యాన్ని అంతకంతకూ పెంచుకున్నారు. పీకేకు 63,203 పోలయ్యాయి. అలానే రెండో స్థానంలో నిలిచిన బీజేపీ అభ్యర్థి నీరజ్ కుమార్ కు 44,250, మడో స్థానంలో నిలిచిన ఆర్జేడీ అభ్యర్థి రేఖ కుమారి 14,085 ఓట్లు సాధించారు. ఈ చరిత్రాత్మక విజయం అనంతరం ప్రశాంత్ కిషోర్ మాట్లాడుతూ.. తన గెలుపు బీజేపీ హైకమాండ్‌కు ఒక బలమైన సందేశమని వ్యాఖ్యానించారు. నేర చరిత్ర కలిగిన వ్యక్తిని బిహార్ ముఖ్యమంత్రిగా చేశారని తీవ్రస్థాయిలో మండిపడిన ఆయన, సామ్రాట్ చౌదరిని వెంటనే సీఎం పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ ఉపఎన్నిక ఫలితం బిహార్ రాజకీయాల్లో సరికొత్త మార్పునకు సంకేతమని ఆయన పేర్కొన్నారు. రాజ్యసభకు ఎన్నికైన బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్.. బంకీపూర్ ఎమ్మెల్యేగా రాజీనామా చేశారు. దీంతో ఆ నియోజకవర్గానికి ఉప ఎన్నిక నిర్వహించారు. బీజేపీ కంచుకోటగా పేరున్న ఈ నియోజకవర్గంలో.. 1995 నుంచి బీజేపీ అభ్యర్థులే విజయం సాధిస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రశాంత్ కిశోర్ అసాధారణ విజయం సాధించడం, బీజేపీ కంచుకోటలో జేఎస్‌పీ జెండా ఎగురవేయడం యావత్ దేశం దృష్టిని ఆకర్షించింది. ప్రశాంత్ విజయంతో.. జేఎస్పీ శ్రేణులు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకున్నాయి.

## సహజీవనం జంటలకూ గృహహింస చట్టం

న్యూఢిల్లీ, ఆగస్టు 3: సహజీవనం అంశంపై భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. సహజీవనంలో భాగస్వామిని వేధింపులకు గురి చేస్తే భారతీయ శిక్షాస్మృతి లోని సెక్షన్ 498'ఏ ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయవచ్చని స్పష్టం చేసింది. పెళ్లి కాలేదనే కారణంతో భర్త స్థానంలో ఉన్న వ్యక్తి వేధింపుల ఆరోపణల నుంచి తప్పించుకోలేరని పేర్కొంది. వివాహం జరగలేదన్న కారణాన్ని చూపి బాధితురాలికి చట్టపరమైన రక్షణ కల్పించకపోవడం రాజ్యాంగంలోని ఆర్టికల్ 14కు విరుద్ధమని తెలిపింది. ఈ మేరకు జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించింది. ఈ సందర్భంగా భర్త అనే పదానికి ధర్మాసనం విస్తృత వివరణను ఇచ్చింది. సహజీవన చేస్తున్న వ్యక్తిని భర్తతో సమానంగా పరిగణించవచ్చని తెలిపింది. ఇలాంటి వ్యక్తులు భాగస్వామిని వేధించి తప్పించుకోలేరని ధర్మాసనం పేర్కొంది. అయితే, అన్ని రకాల సహజీవనాలకు ఈ తీర్పు వర్తించదని స్పష్టం చేసింది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి సహజీవనం చేస్తూ హింసకు పాల్పడిన వారికే సెక్షన్ 498'ఏ వర్తిస్తుందని వెల్లడించింది. అలాగే, ప్రాథమిక విచారణ నిర్వహించకుండా తక్షణ అరెస్టులు చేయవద్దని పోలీసులకు కఠిన ఆదేశాలు జారీ చేసింది. ఈ సందర్భంగా సెక్షన్ 498'ఏ ఉద్దేశాన్ని ధర్మాసనం వివరించింది. ఈ సెక్షన్ మహిళలను భర్త లేదా అతని కుటుంబ సభ్యుల మానసిక, శారీరక వేధింపుల నుంచి రక్షించడానికే అని గుర్తు చేసింది.

వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 76
మంగళవారం
04 ఆగష్టు 2026

# భూభారతి ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ ఉద్యోగుల సమస్యలపై కలెక్టర్లకు వినతిపత్రాల సమర్పణ

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 3 (వార్తా వేదిక సూర్య )

తెలంగాణ భూభారతి ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్ పిలుపు మేరకు సోమవారం రాష్ట్రంలోని అన్ని జిల్లా కలెక్టరేట్ కార్యాలయాలలో భూభారతి ఫీల్డ్ టెక్నికల్ స్టాఫ్ ఉద్యోగులు ఐక్యంగా పాల్గొని జిల్లా కలెక్టర్ గారికి, అదనపు రెవెన్యూ కలెక్టర్ గారికి, కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కి తమ సమస్యలు, న్యాయమైన డిమాండ్ల పై వినతిపత్రాలను సమర్పించారు. గత ఎనిమిది సంవత్సరాలుగా రాష్ట్ర రెవెన్యూ శాఖలో భూసంబంధిత సేవల నిర్వహణలో ఎఫ్.టి.ఎస్ ఉద్యోగులు కీలక పాత్ర పోషిస్తున్నారు. ధరణి నుండి భూభారతి వరకు ప్రభుత్వ లక్ష్యాల అమలులో నిరంతరం సేవలందిస్తూ, రైతులు, ప్రజలకు భూ రికార్డుల నిర్వహణ, సాంకేతిక సహాయం, ఫీల్డ్ స్థాయి సేవలలో విశేషంగా పనిచేస్తున్నారు. అయినప్పటికీ ఉద్యోగ భద్రత లేకపోవడం, సేవల పునరుద్ధరణలో ఆలస్యం, పెండింగ్ వేతనాల చెల్లింపులు జరగకపోవడం వంటి సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వం వెంటనే 2026--27 ఆర్థిక సంవత్సరానికి ఎఫ్.టి.ఎస్ ఉద్యోగుల సేవలను పునరుద్ధరించాలని, ప్రస్తుతం విధుల్లో ఉన్న 636 మంది ఎఫ్.టి.ఎస్ ఉద్యోగుల సేవలను యథాతథంగా కొనసాగించాలని, పెండింగ్‌లో ఉన్న 15 నెలల వేతనాలను తక్షణమే విడుదల చేయాలని, ఐ.ఎఫ్.ఎం.ఐ.ఎస్ పోర్టల్‌లో ఎఫ్. టి.ఎస్ ఉద్యోగుల వివరాలను నమోదు చేసి ప్రతి నెలా



సమయానికి వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని వినతిపత్రంలో కోరారు. అదేవిధంగా భూభారతి పోర్టల్ నిర్వహణలో అనుభవజ్ఞులైన ఎఫ్.టి.ఎస్ ఉద్యోగులకు తగిన గుర్తింపు కల్పించి, వారి సేవలను నిరంతరంగా వినియోగించేలా ప్రభుత్వం శాశ్వత పరిష్కారం దిశగా నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్లు, అదనపు రెవెన్యూ కలెక్టర్లు, కలెక్టరేట్ అధికారులు వినతిపత్రాలను స్వీకరించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్లు ఉద్యోగుల ప్రతినిధులు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్.టి.ఎస్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను సానుకూలంగా పరిశీలించి, త్వరితగతిన అనుకూల నిర్ణయం తీసుకుంటుందని ఉద్యోగులు ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజలకు నాణ్యమైన రెవెన్యూ సేవలు నిరంతరంగా అందించాలంటే ఎఫ్.టి.ఎస్ ఉద్యోగుల సేవలను కొనసాగించడం అత్యంత అవసరమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల ఎఫ్.టి.ఎస్ ఉద్యోగులు, జిల్లా అధ్యక్షులు, జిల్లా కోఆర్డినేటర్లు,సంఘం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఐక్యతను చాటుతూ ప్రభుత్వానికి తమ విజ్ఞప్తిని వినిపించారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నల్గొండ జిల్లా నుండి జిల్లా కోఆర్డినేటర్ జానీ పాషా, జిల్లా ట్రెజరర్ నాగరాజు, నదీమ్, అశోక్, నరేష్, హర్ష, బాలాజీ, వాలు సతీష్, అవినాష్ , మూబిన్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండ



## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం

### - గ్రీవెన్స్ డే లో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ బ్యూరో, ఆగస్టు 3 (వార్తా వేదిక సూర్య )

జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్ పరిధుల నుంచి వచ్చిన 58 మంది బాధితులు తమ సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను జిల్లా ఎస్పీ కి అందజేశారు. ఈ సందర్భంగా ప్రతి బాధితుడి ఫిర్యాదును జిల్లా ఎస్పీ స్వయంగా పరిశీలించి, వారి సమస్యలను విని, సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి చట్టపరంగా, నిష్పాక్షికంగా విచారణ జరిపి త్వరితగతిన తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. భూ వివాదాలు, కుటుంబ కలహాలు, మోసం, ఆర్థిక లావాదేవీలు, ఇతర వ్యక్తిగత సమస్యలకు సంబంధించిన వినతులను స్వీకరించి, ప్రతి ఫిర్యాదుపై పారదర్శకంగా విచారణ చేపట్టి బాధితులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు. పోలీస్ శాఖ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని, బాధితులు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రతి సోమవారం నిర్వహించే పోలీస్ గ్రీవెన్స్ డేను వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.



## బీఆర్ఎస్‌కు పార్టీకి బిగ్ షాక్

ఆగస్టు03వనపర్తి( వార్తా వేదిక సూర్య ) :

శ్రీరంగాపురం మండలంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు విష్ణు ముదిరాజ్ ఆధ్వర్యంలో శ్రీరంగాపురం ఉపసర్పంచ్ కళ్యాణకారి కాజా, వార్డు సభ్యులు చిట్టెమ్మ కురుమయ్య, శేఖర్, సుధా, రవి సాగర్‌లకు వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని పేర్కొన్నారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందని, అందరూ ఐక్యంగా పనిచేసి పార్టీని గ్రామ స్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని సూచించారు.

ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ రామచంద్ర యాదవ్, గోవింద్, బహుజన రమేష్, రాజ్యలక్ష్మి, సురేష్ తదితరులు పాల్గొన్నారు

## నిధుల వినియోగంపై సదస్సు

ఆగస్టు03వనపర్తి( వార్తా వేదిక సూర్య ) :



ఇంటర్మీడియట్ విద్యలో సమగ్ర శిక్షా నిధుల వినియోగంపై హైదరాబాద్ నాంపల్లి ఇంటర్ డైరెక్టర్ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్ అధికారి నరేంద్ర కుమార్, 12 ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాళ్లు పాల్గొన్నారు. డైరెక్టర్ గారి ఆదేశాల మేరకు సమగ్ర శిక్షా నిధుల వినియోగంపై అవగాహన కోసం సదస్సు నిర్వహించడం జరిగిందని జిల్లా ఇంటర్ అధికారి నరేంద్ర కుమార్ తెలిపారు.


## అధికారులపై ఎమ్మెల్యే ఆగ్రహం

ఆగస్టు03వనపర్తి( వార్తా వేదిక సూర్య ) :



శ్రీరంగాపూర్ మండల కేంద్రంలోని పాఠశాలలో సమస్యలపై ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తాగునీరు, మరుగుదొడ్లు, తరగతి గదుల పరిస్థితిపై అసంతృప్తి తెలిపారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత విషయంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం తరగతి గదులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు.

## మానులో యూజీ, పీజీ ప్రవేశాలకు అవకాశం



నల్లగొండ బ్యూరో, ఆగస్టు 3 (వార్తా వేదిక సూర్య )

తెలంగాణ రాష్ట్రంలోని ముస్లిం విద్యార్థులకు హైదరాబాద్‌లోని మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ (మాను)లో 2026-27 విద్యా సంవత్సరానికి వివిధ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తున్నట్లు మాను స్టడీ సెంటర్ నల్గొండ సమన్వయకర్త డా. ఎస్.కె.ఆర్. అన్సారీ తెలిపారు. విశ్వవిద్యాలయంలో అండర్ గ్రాడ్యుయేట్ విభాగంలో బి.ఏ. (ఆనర్స్), బి.కాం, బి.ఎస్సీ కోర్సులు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. పీజీ విభాగంలో అరబిక్, ఉర్దూ, చరిత్ర, ఇంగ్లీష్, హిందీ, ఇస్లామిక్ స్టడీస్‌లో ఎం.ఏ. కోర్సులకు ప్రవేశాలు ఉంటాయని తెలిపారు. అలాగే జర్నలిజం, ఇంగ్లిష్ బోధన, బాల్య సంరక్షణ--విద్య, పాఠశాల నాయకత్వం, ఉపాధి నైపుణ్యాలు, ఉర్దూ డిప్లొమా కోర్సులతో పాటు ఉర్దూ మాధ్యమం ద్వారా ఇంగ్లిష్ ప్రావీణ్య ధ్రువపత్ర కోర్సులు కూడా అందిస్తున్నట్లు వివరించారు. ప్రవేశాల ప్రక్రియ, కోర్సుల ప్రత్యేకతలు, విద్యార్థులకు లభించే అవకాశాలపై విశ్వవిద్యాలయ ప్రాంతీయ సంచాలకులు డా. మజహర్ ఖాద్రీ, క్యూ డైరెక్టర్ డా. సమీ సిద్ధిఖీ, సహాయ సంచాలకులు డా. అమాన్ అబేద్ తదితరులు నిర్వహించిన సమావేశంలో అవగాహన కల్పించినట్లు అన్సారీ తెలిపారు. ఈ సందర్భంగా పోస్టర్ను ఆవిష్కరించారు ఆసక్తి ఉన్న విద్యార్థులు సకాలంలో దరఖాస్తు చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. పూర్తి వివరాలకు9848514312 సంపాదించాలని తెలిపారు.

## ఎమ్మార్పీఎస్ నల్లగొండ మండల నూతన కమిటీ ఎన్నిక



నల్లగొండ బ్యూరో, ఆగస్టు 3 (వార్తా వేదిక సూర్య )

ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మత దురంహకారం కుల వివక్షత సాఫీక అసమానతలు లేని సమ సమాజ నిర్మాణం కోసం జరిగే కర్తవ్య నిర్వహణకై జాతిని సమగ్ర అభివృద్ధి వైపు నడిపించే దిశగా క్షేత్రస్థాయిలో ఎమ్మార్పీఎస్ బలోపేతం చేయాలని ఎంఎస్పి నల్లగొండ జిల్లా మాజీ అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక పి ఆర్ టి యు భవన్లో నల్గొండ మండల ఇన్చార్జ్ బొజ్జ దేవయ్య మాదిగ ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి, అనుబంధ సంఘాల సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది.

ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంఎస్పి మాజీ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్ మాదిగ హాజరై మాట్లాడుతూ.. షెడ్యూలు కులాల రిజర్వేషన్లు సాధించిన అనంతరం జాతీయస్థాయిలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మాదిగల పేదరిక నిర్మూలన కోసం భవిష్యత్తు పోరాటం కొనసాగుతుందని తెలిపారు. సామాజిక ఆర్థిక రాజకీయ అసమానతలు లేని వ్యవస్థ కోసం జరిగే ఈ పోరాటానికి మాదిగలు మరింత శక్తివంతంగా సిద్ధం అవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం నల్లగొండ మండల ఎంఆర్పీఎస్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ నల్లగొండ మండల అధ్యక్షులుగా దున్న శివ కుమార్, ప్రధాన కార్యదర్శిగా కాసార్ల శివశంకర్ మాదిగ, అధికార ప్రతినిధిగా చింత సైదులు, ఉపాధ్యక్షులు చింత ఇంద్రకుమార్, బీపంగి సందీప్, బచ్చలకూరి శ్రీను, కార్యదర్శులు గా తీగల నాగరాజు, ఈసారం ప్రవీణ్, కందుకూరి నగేష్. పోతపాక లింగయ్య. సంయుక్త కార్యదర్శి ఇంజమూరి వినయ్ మాదిగ, ప్రచార కార్యదర్శి బొజ్జ సందీప్ మాదిగ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తీగల ఇంద్ర కుమార్, మంద సైదులు మాదిగ, బీపంగి చంటి, దీపంగి సైదులు, బీపంగి పెద్దలు యాదయ్య, దాసరి సత్తయ్య, పాలడుగు శ్రీను, మామిడి కృష్ణ, బకరం జగన్, పులిగిల్ల కృష్ణ, విసరం శ్రవణ్, ఈసరం కృష్ణ దున్న పవన్, కొత్తపల్లి నాగరాజు, చింత రాములు, సర్పంచ్ సైదులు, వినయ్, ప్రసాదు, ప్రశాంతు నల్లగొండ మండలంలో అన్ని గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## 5న చలీదోన క్షేత్రంలో మునుగోడు నియోజకవర్గ జర్నలిస్టుల వన సమ్మేళనం

నాంపల్లి, ఆగస్టు 03 (వార్త వేదిక సూర్య):





నల్గొండ జిల్లా నాంపల్లి మండలం మునుగోడు నియోజకవర్గ స్థాయి వర్కింగ్ జర్నలిస్టుల ఆత్మీయ వన సమ్మేళనం మరియు సమావేశాన్ని ఈ నెల 5వ తేదీ (బుధవారం) ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు నల్లగొండ జిల్లా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాలెంక గురుపాదం, ఐఖఔజీ-143 మునుగోడు నియోజకవర్గ ఉపాధ్యక్షులు కామిశెట్టి యాదయ్య, నాంపల్లి మండల అధ్యక్షులు గడ్డం వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. నాంపల్లి మండలం, తుంగపాటి గౌరారం రెవిన్యూ గ్రామ శివారులోని స్వయంభూ శ్రీ చలీదోన శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఈ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ గుర్తుండిపోయేలా ఈ ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

ముఖ్య అతిథులుగా 'అల్లం నారాయణ'


ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ మాజీ చైర్మన్, ఐఖఔజీ-143 రాష్ట్ర అధ్యక్షులు అల్లం నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుతీ సాగర్, కోశాధికారి పి. యోగానంద, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు అవ్వారి భాస్కర్, నల్లగొండ జిల్లా అధ్యక్షులు గుండెలోని జయశంకర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు వీరస్వామి, శివ ప్రసాద్ హాజరవుతున్నట్లు వారు ?ంచారు. వీరితో పాటు జిల్లా ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, మునుగోడు నియోజకవర్గ నాయకులు, జిల్లాలోని 6 నియోజకవర్గాల యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు. మునుగోడు నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టు మిత్రులందరూ సమయానికి హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం చేయాలని వారు కోరారు.

## ట్రాన్స్‌ఫార్మర్ కాపర్ వైర్ల చోరీ ప్రాంతాన్ని పరిశీలించిన బీజేపీ నాయకులు

ఆగస్టు03వనపర్తి( వార్తా వేదిక సూర్య ) :

మండల కేంద్రంలోని పెద్దమారూర్ గ్రామ సమీపంలోని చిన్నమారూర్ పేస్టు--2 పంప్‌హౌస్, ఫేజ్--1 పంప్‌హౌస్ విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ నుంచి గుర్తుతెలియని దుండగులు కాపర్ వైర్లను చోరీ చేశారు. విషయం తెలుసుకున్న బీజేపీ నాయకులు రెండోసారి సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు.

రాష్ట్ర బీజేపీ నాయకులు కురువ చిన్న మల్లయ్య, గూడెం సర్పంచ్ కొత్త వెంకటరెడ్డి నాగర్‌కర్నూల్ జిల్లా జనరల్ సెక్రెటరీ జగ్గారెడ్డి, మండల అధ్యక్షుడు బొగ్గు కురుమయ్య, మండల జనరల్ సెక్రెటరీ సంపత్ కుమార్, మేకల చెన్నయ్య మండల ఉపాధ్యక్షుడు గణేష్ రెడ్డి మద్దిలేటి తదితరులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. చోరీలకు పాల్పడిన దుండగులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.సమస్యపై అధికారులు స్పందించకపోతే మండల వ్యాప్తంగా ఆందోళన చేపట్టి కార్యాలయాలను ముట్టడిస్తామని బీజేపీ నాయకులు హెచ్చరించారు.



# ప్రజావాణిలో 56 వినతులు స్వీకరించిన కలెక్టర్

నాగర్ కర్నూల్

**నాగర్ కర్నూల్ ఆగస్టు 03 ( వార్త వేదిక సూర్య ) :**
నాగర్ కర్నూల్ జిల్లాలోని వివిధ మండలాల పరిధిలోని గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు వివిధ సమస్యలు, సమస్యలకు సంబంధించిన వినతిపత్రాలను జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ కు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి రాకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రతి అర్జీపై క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి, అర్హత మేరకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన పాలన అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల సమస్యల పరిష్కారంలో ఎలాంటి నిర్లక్ష్యం, జాప్యం సహించబోమని హెచ్చరించారు. ప్రజావాణిలో అందిన అర్జీలపై తీసుకున్న చర్యలను ఎప్పటికప్పుడు సమీక్షించి, పెండింగ్ లేకుండా చూడాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. జిల్లాలోని అన్ని శాఖల అధికారులు తమ సిబ్బందిని జిల్లా రెడ్ క్రాస్ సంస్థలో సభ్యత్వం నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్ని శాఖల అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.చెన్నయ్య, దేవ సహాయం,డిఆర్ఓ పాండు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ విభాగాల సూపరింటెండెంట్ తదితరులు పాల్గొన్నారు.





## ఎస్బీఐ ఏర్పాటుకు అంగీకారం

**ఆగస్టు03వనపర్తి( వార్తా వేదిక సూర్య ) :**
అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలో ఎస్బీఐ బ్యాంకు ఏర్పాటుకు సీజీఎం సునీల్ గోయల్ అంగీకరించినట్లు బీజేపీ రాష్ట్ర నాయకుడు బంగ్లా లక్ష్మీకాంత్రెడ్డి తెలిపారు. బ్యాంకు ఏర్పాటుపై ప్రతినిధులు హైదరాబాద్లోని ఎస్బీఐ కార్యాలయంలో సీజీఎంను కలిశారు. త్వరలో అమరచింతలో బ్యాంకు సేవలు ప్రారంభమవుతాయని వెల్లడించారు. కార్యక్రమంలో డెవలప్మెంట్ ఫోరం నాయకులు పాల్గొన్నారు.

## జేజమ్మ కృషితో అమరచింతకు ఎస్బీఐ బ్యాంకు మంజూరు

**డా. బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి...**

**మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 3(వార్త వేదిక సూర్య ):**



అమరచింత మండల కేంద్రానికి ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) శాఖ మంజూరైనట్లు బీజేపీ రాష్ట్ర నాయకులు డా. బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి తెలిపారు.

మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణమ్మ (జేజమ్మ) ప్రత్యేక చొరవతో ఈ బ్యాంకు మంజూరైందని ఆయన పేర్కొన్నారు. రెండు నెలల క్రితం హైదరాబాద్లోని ఎస్బీఐ సెంట్రల్ కార్యాలయంలో ఎస్బీఐ సౌత్ ఇండియా ఏజీఎం సునీల్ గోయెల్ను కలిసి అమరచింత ప్రాంత ప్రజలు, వ్యాపారులు, రైతులు ఎదుర్కొంటున్న బ్యాంకింగ్ ఇబ్బందులను వివరించినట్లు తెలిపారు.

అనంతరం జోగులాంబ గద్వాల డివిజన్ ఎస్బీఐ అధికారులు అమరచింతలో స్థల పరిశీలన నిర్వహించి అవసరమైన వివరాలను సేకరించారని చెప్పారు.

తాజాగా హైదరాబాద్లోని ఎస్బీఐ సెంట్రల్ కార్యాలయంలో ఏజీఎంను మరోసారి కలిసి వివరాలు తెలుసుకోగా, అమరచింతకు ఎస్బీఐ శాఖ అధికారికంగా మంజూరైందని, మరో రెండు నుంచి మూడు నెలల్లో బ్యాంకింగ్ సేవలు ప్రారంభమవుతాయని ఏజీఎం వెల్లడించినట్లు డా. బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా అమరచింతకు ఎస్బీఐ శాఖ తీసుకురావడంలో కీలక పాత్ర పోషించిన ఎంపీ డీకే అరుణమ్మ కు డా. బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి, డా. మంగా లావణ్య అంజి, అమరచింత డెవలప్మెంట్ ఫోరం సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## బస్సులో మరిచిపోయిన పర్సును ప్రయాణికుడికి అప్పగించిన ఆర్టీసీ సిబ్బంది..

**మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 3(వార్త వేదిక సూర్య ):**



హైదరాబాద్ నుండి రాయచూరు వెళ్తున్న ఓ ప్రయాణికుడు తన పర్సును బస్సులో మరిచిపోయాడు. విధుల్లో ఉన్న ఆర్టీసీ కండక్టర్ పర్సును గుర్తించి భద్రంగా ఉంచి జడ్చర్ల బస్టాండ్లోని కంట్రోలర్ రామ్ లక్ష్మమ్మ, ట్రాఫిక్ గైడ్ ప్రకాష్కు అప్పగించారు.

పర్సులో ఉన్న రూ.3,000 నగదుతో పాటు ఇతర వస్తువులు యథావిధిగా ఉండటంతో ఆర్టీసీ సిబ్బంది వాటిని సంబంధిత ప్రయాణికుడికి అప్పగించారు.

తన పోగొట్టుకున్న పర్సు సురక్షితంగా తిరిగి అందడంతో ప్రయాణికుడు ఆనందం వ్యక్తం చేస్తూ, నిజాయితీగా వ్యవహరించిన కండక్టర్తో పాటు కంట్రోలర్ రామ్ లక్ష్మమ్మ, ట్రాఫిక్ గైడ్ ప్రకాష్లకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఘటన ఆర్టీసీ సిబ్బంది నిజాయితీ, బాధ్యతాయుత సేవలకు నిదర్శనంగా నిలిచింది.

# పోషక అభియాన్లో భాగంగా తల్లిపాల వారోత్సవాలు నిర్వహించాలి



**జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్**

**నాగర్ కర్నూల్ ఆగస్టు 03 ( వార్త వేదిక సూర్య ) :**
నాగర్ కర్నూల్ జిల్లాలో కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా రూపొందించిన ప్రత్యేక అవగాహన గోడపత్రికను (పోస్టర్ను) జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. చెన్నయ్య, దేవ సహాయం, జిల్లా రెవెన్యూ అధికారి (డీఆర్వో), జిల్లా ఇన్చార్జి సంక్షేమ శాఖ అధికారి పాండు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు, ఐసీడీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిపాలు శిశువుకు ప్రకృతి ప్రసాదించిన అమూల్యమైన వరమని, పుట్టిన వెంటనే శిశువుకు తల్లిపాలు అందించడం ద్వారా శిశువు ఆరోగ్యవంతంగా ఎదగడంతో పాటు వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. పుట్టిన తొలి గంటలోనే తల్లిపాలు పట్టించడం అత్యంత ముఖ్యమని, అలాగే తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వడం వల్ల శిశువుకు అవసరమైన అన్ని పోషకాలు సహజంగానే అందుతాయని తెలిపారు.

తల్లిపాలు శిశువు శారీరక, మానసిక ఎదుగుదలకు ఎంతగానో దోహదపడతాయని, తల్లిపాలు ఇవ్వడం వల్ల తల్లి ఆరోగ్యానికి కూడా అనేక ప్రయోజనాలు ఉన్నాయని, అందువల్ల ప్రతి గర్భిణి, బాలింతకు తల్లిపాల ప్రాముఖ్యతపై సమగ్ర అవగాహన కల్పించడం మహిళా శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తల ప్రధాన బాధ్యత అని స్పష్టం చేశారు.

జిల్లాలో నిర్వహించే తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గ్రామాలు, మండలాలు, పట్టణ ప్రాంతాల్లోని అంగన్వాడీల్లో ప్రత్యేక అవగాహన సమావేశాలు నిర్వహించి, ఇంటింటి ప్రచార కార్యక్రమాలు, అంగన్వాడీ కేంద్రాల్లో ప్రత్యేక చర్చలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. తల్లిపాలపై ప్రజల్లో ఉన్న అపోహలను శాస్త్రీయ ఆధారాలతో తొలగించి, ప్రతి తల్లి తన బిడ్డకు తల్లిపాలే ఉత్తమ ఆహారమనే సందేశాన్ని చేరవేయాలని ఆదేశించారు.

పోషకాహార లోపాన్ని తగ్గించడం, శిశు మరణాలను నివారించడం, చిన్నారుల్లో రోగనిరోధక శక్తిని పెంపొందించడం వంటి లక్ష్యాల సాధనలో తల్లిపాలు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రభుత్వం అమలు చేస్తున్న పోషక అభియాన్ కార్యక్రమం లక్ష్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ప్రతి కార్యక్రమం ఫలవంతంగా జరిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.



## జనరల్ బాడీ సమావేశంలో అన్ని శాఖల పనితీరుపై సమీక్ష

**అధికారుల సమన్వయంతో ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలి:**

**ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్)**

**మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 3 (వార్త వేదిక సూర్య ):**



మదనపురం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మండల సర్వసభ్య (జనరల్ బాడీ) సమావేశంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జీఎంఆర్) పాల్గొని వివిధ ప్రభుత్వ శాఖల పనితీరును సమగ్రంగా సమీక్షించారు.

సమావేశంలో రెవెన్యూ, వ్యవసాయ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీ, విద్య, వైద్య ఆరోగ్యం, విద్యుత్, హౌసింగ్, మిషన్ భగీరథ, గ్రామీణ నీటి సరఫరా, పశుసంవర్ధక, ఆర్అండ్బీ, ఉద్యానవన, ఎక్సైజ్, ఇరిగేషన్, అటవీ, వెటర్నరీ తదితర శాఖల అధికారులు తమ శాఖల పురోగతిని వివరించారు.

అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అధికారులు ప్రజా సమస్యల పరిష్కారంలో జవాబుదారీతనంతో వ్యవహరించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో ప్రజాప్రతినిధులు, సర్పంచులతో సమన్వయం పెంచాలని సూచించారు. పెండింగ్లో ఉన్న అభివృద్ధి పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయడంతో పాటు రెవెన్యూ శాఖ భూ సమస్యలు, ప్రజల దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు మెరుగుపడటంతో అడ్మిషన్లు పెరిగాయని పేర్కొన్న ఆయన, ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామాల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని, నీటి సంరక్షణ, చెరువుల పునరుద్ధరణకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉండేలా చూడడంతో పాటు రాబోయే సీజన్ను దృష్టిలో ఉంచుకుని అవసరమైన మందులను సిద్ధంగా ఉంచాలని అన్నారు. రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలని, త్వరలో ట్రాన్స్ఫార్మర్లు, ఏబీ స్విచ్లు, విద్యుత్ పోల్స్ పంపిణీ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, ప్రతి గ్రామంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా నిరంతర నీటి సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు సకాలంలో అందించడంతో పాటు గ్రామస్థాయిలో పశువైద్య సేవలను మరింత సమర్థవంతంగా అందించాలని సూచించారు.

గ్రామాలు, మండల కేంద్రాల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్యం, మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని, రోడ్లు, భవనాల నిర్మాణ పనులను నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఉద్యాన పంటలను ప్రోత్సహిస్తూ రైతులకు అవగాహన కల్పించాలని హార్టికల్చర్ శాఖ అధికారులను ఆదేశించారు.

విద్య, వైద్యం, ఇరిగేషన్ రంగాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని పేర్కొన్న ఎమ్మెల్యే, మదనపురం మండలంలో 90 శాతం ఇండ్లకు గృహజ్యోతి పథకం కింద ఉచిత విద్యుత్ అందుతోందన్నారు. సరళసాగర్, నెల్విడి, కూరుమూర్తి రాయ ఎత్తిపోతల పథకాల మరమ్మతుల కోసం రూ.5 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు.

చివరగా అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు పాల్గొన్నారు.

# పదోన్నతి బాధ్యతలను మరింత పెంచుతుంది- జిల్లా ఎస్పీ డాక్టర్.సంగ్రామ్ సింగ్ జి పాటిల్



**నాగర్ కర్నూల్ ఆగస్టు 03 ( వార్త వేదిక సూర్య ) :**
నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ కార్యాలయంలోని స్పెషల్ బ్రాంచ్ లో హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న సుధాకర్ రెడ్డి ఇటీవలే ఏఎస్ఐ గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ డాక్టర్. సంగ్రామ్ సింగ్ జి పాటిల్ అభినందనలు తెలిపి తన చేతుల మీదుగా సుధాకర్ రెడ్డి కి అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్(ఏఎస్ఐ) హోదాకు సంబంధించిన స్టార్స్ అలంకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పదోన్నతి అనేది కేవలం ఉద్యోగంలో ఉన్నత స్థానానికి ఎదగడమే కాకుండా, బాధ్యతలు మరింత పెంచుతుందని తెలిపారు. పదోన్నతి పొందిన ప్రతి పోలీస్ సిబ్బంది తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలన్నారు. పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి బాధితుడి కష్టాన్ని సానుభూతితో వినడం, వారికి తక్షణ సహాయం అందించడం, న్యాయం జరిగేలా కృషి చేయడం పోలీస్ సిబ్బంది ప్రధాన కర్తవ్యమని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా మహిళలు, పిల్లలు, నిరుపేదలు వంటి బలహీన వర్గాలకు పోలీసులు అండగా నిలవాలని సూచించారు. పోలీస్ శాఖలో క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావం వంటి విలువలను పాటిస్తూ ప్రజల విశ్వాసాన్ని పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, స్పెషల్ బ్రాంచ్ ఎస్ఐ రామ్ లాల్ , సిబ్బంది పాల్గొన్నారు.

# ఆపరేషన్ ముస్కాన్--12 విజయానికి సమిష్టి కృషి

**అదనపు ఎస్పీ రత్నం**

**మహబూబ్నగర్ బ్యూరో, ఆగస్టు 3 (వార్త వేదిక సూర్య ):**
ఆపరేషన్ ముస్కాన్--12 విజయవంతం కావడంలో పోలీసు శాఖతో పాటు వివిధ ప్రభుత్వ శాఖలు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, మహిళా--శిశు సంక్షేమ శాఖ, కార్మిక శాఖ, వైద్య--ఆరోగ్య శాఖ, చైల్డ్లైన్, స్వచ్ఛంద సంస్థల సమన్వయం కీలకమని అదనపు ఎస్పీ ఎన్.బీ. రత్నం అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో విశేష సేవలందించిన అధికారులు, పోలీసు సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నవాబుపేట మండలం యన్మన్గండ్ల గ్రామానికి చెందిన కొల్లూరు వెంకటేష్ కూడా అదనపు ఎస్పీ రత్నం చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్నారు.

వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 76
మంగళవారం
04 ఆగస్టు 2026



## సేవా కార్యక్రమాల్లో మూడు వాసవి క్లబ్‌లు ఆదర్శం --

### జోన్ సోషల్ విజిట్ ఘన విజయం..

### సేవా కార్యక్రమాలే వాసవి క్లబ్‌ల ప్రధాన లక్ష్యం: కొట్ర శిరీష

### ప్రజాసేవలో ముందుంటున్న మూడు వాసవి క్లబ్‌లకు ప్రశంసలు..

### క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శులకు జ్ఞాపికలతో ఘన సన్మానం

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 3 (వార్త వేదిక సూర్య):**

మహబూబ్‌నగర్ వనిత క్లబ్ ఆధ్వర్యంలో జోన్ సోషల్ విజిట్ కార్యక్రమం సోమవారం మహబూబ్‌నగర్ పట్టణంలోని వాసవ్యా ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జోన్ చైర్‌పర్సన్ బెండ సత్యవతి అధ్యక్షత వహించగా, జిల్లా ప్రోగ్రామ్ ఉమెన్ ఇన్‌ఫార్మెంట్ కొట్ర శిరీష ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొట్ర శిరీష మాట్లాడుతూ, జోన్ పరిధిలోని మూడు వాసవి క్లబ్‌లు సమాజ సేవలో విశేషంగా రాణిస్తున్నాయని కొనియాడారు. అవసరమైన ప్రతి చోట సేవా కార్యక్రమాలను విస్తరించాలని, క్లబ్‌లకు సంబంధించిన సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రతి సమావేశానికి సభ్యులు తప్పనిసరిగా హాజరై క్లబ్ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ వలకొండ శ్రీదేవి మాట్లాడుతూ, జోన్ చైర్‌పర్సన్ బెండ సత్యవతి సమర్థ నాయకత్వంలో మూడు క్లబ్‌లు చురుకుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందాయని తెలిపారు. నిర్వహిస్తున్న ప్రతి కార్యక్రమాన్ని ఉన్నత స్థాయికి నివేదిస్తూ మంచి పేరు తెచ్చుకున్నట్లు పేర్కొన్నారు. జోన్ చైర్‌పర్సన్ బెండ సత్యవతి మాట్లాడుతూ, మక్తల్ వాసవి క్లబ్, వనిత క్లబ్, మహబూబ్‌నగర్ వనిత క్లబ్‌లు క్యాలెండర్ ఈవెంట్లను విజయవంతంగా పూర్తి చేస్తూ విస్తృతంగా సేవా కార్యక్రమాలు చేపట్టాయని తెలిపారు. తాము ఊహించిన దానికంటే ఎక్కువగా ప్రజలకు సేవలందించగలిగామని, జోన్ పరిధిలోని అన్ని క్లబ్‌ల సోషల్ విజిట్లు విజయవంతంగా పూర్తయ్యాయని పేర్కొన్నారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన అతిథులు, క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులను జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ కోఆర్డినేటర్లు అలంపల్లి సువర్ణ, మహబూబ్‌నగర్ వనిత క్లబ్ అధ్యక్షురాలు కండే మహాలక్ష్మి, కార్యదర్శి ఆగిర్ మానస, వాసవి క్లబ్ అధ్యక్షుడు మేడిశెట్టి హరికృష్ణ, కార్యదర్శి కొత్త ఆంజనేయులు, కోశాధికారి తాలంపల్లి పవన్ కుమార్, వనిత క్లబ్ అధ్యక్షురాలు లిల్వాల ప్రసన్న, క్లబ్ సభ్యులు, అతిథులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ ముస్కాన్-- 12 విజయానికి శాఖల సమిష్టి కృషే కారణం:

### అదనపు ఎస్పీ రత్నం..

### విశేష సేవలందించిన అధికారులకు ప్రశంసాపత్రాల ప్రదానం..

### చిన్నారుల సంక్షేమానికి ఇదే సమన్వయంతో పనిచేయాలని పిలుపు..

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 3 (వార్త వేదిక సూర్య):**




మహబూబ్‌నగర్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఆపరేషన్ ముస్కాన్--12 విజయవంతం కావడంలో పోలీసు శాఖతో పాటు వివిధ ప్రభుత్వ శాఖలు, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ ), మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, వైద్య--ఆరోగ్య శాఖ, కార్మిక శాఖ, చైల్డ్‌లైన్, స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో చేసిన కృషి కీలకమని అదనపు ఎస్పీ ఎన్‌బీ రత్నం తెలిపారు.

సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీడి. జానకి, ఆదేశాల మేరకు నిర్వహించిన కార్యక్రమంలో ఆపరేషన్ ముస్కాన్--12లో విశేష సేవలందించిన వివిధ శాఖల అధికారులు, పోలీసు సిబ్బంది, చైల్డ్‌లైన్ ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల సభ్యులకు అదనపు ఎస్పీ ప్రశంసాపత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూలై 1 నుంచి 31 వరకు నెల రోజుల పాటు అన్ని శాఖలు సమిష్టిగా పనిచేయడం వల్లే ఆపరేషన్ విజయవంతమైందన్నారు. బాల కార్మికత్వం, భిక్షాటన, బాల్య వివాహాలు, విద్యకు దూరమైన చిన్నారులను గుర్తించి రక్షించడంలో ప్రతి శాఖ తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వహించిందని కొనియాడారు.

శాఖల మధ్య సమన్వయం, సేవా దృక్పథం, బాధ్యతాయుతమైన విధి నిర్వహణ వల్లే ఆశించిన ఫలితాలు సాధ్యమయ్యాయని పేర్కొన్న ఆయన, భవిష్యత్తులో కూడా ఇదే అంకితభావంతో ప్రతి చిన్నారి హక్కుల పరిరక్షణకు, వారికి సురక్షితమైన, విద్యతో కూడిన భవిష్యత్తు కల్పించేందుకు అన్ని శాఖలు కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ చైర్మన్ నయీముద్దీన్, మహిళా పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ కృష్ణయ్య, డీసీపీవో నర్మదా, డిప్యూటీ డి ఈ ఎం ఓ డాక్టర్ శశికాంత్, లేబర్ అధికారి బాసిత్, ఎస్‌ఐ లెనిన్, ఏ టీ హెచ్ యూ సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ప్రజల వినతులు స్వీకరించిన జిల్లా ఎస్పీ డి. జానకి



**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 3 (వార్త వేదిక సూర్య ):**

ప్రజల నుంచి వచ్చే వినతులపై వెంటనే స్పందించి, చట్టబద్ధంగా త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులకు జిల్లా ఎస్పీ డి. జానకి, ఆదేశించారు. సోమవారం మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎస్పీ ప్రజల నుంచి నేరుగా ఫిర్యాదులను స్వీకరించి, జిల్లా వ్యాప్తంగా వచ్చిన వినతులను శ్రద్ధగా పరిశీలించారు. అనంతరం సంబంధిత పోలీస్ స్టేషన్‌ల సీఐలు, ఎస్‌ఐలతో మాట్లాడి సమస్యల వివరాలు తెలుసుకుని, తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఎలాంటి పైరవీలు లేదా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ప్రజలు నేరుగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. ప్రతి ఫిర్యాదును నిష్పాక్షికంగా పరిశీలించి, చట్టబద్ధమైన విధానంలో న్యాయం జరిగేలా పోలీసు శాఖ కట్టుబడి ఉందన్నారు. ప్రజలకు మరింత చేరువగా ఉంటూ శాంతి భద్రతలను పరిరక్షించడం పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్న ఎస్పీ, ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, సంబంధిత అధికారుల సమన్వయంతో త్వరితగతిన పరిష్కరిస్తున్నామని తెలిపారు. ప్రజలకు సత్వర, పారదర్శకమైన, నాణ్యమైన సేవలు అందించేందుకు మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ డి. జానకి స్పష్టం చేశారు.

# పేటలో ఏఈఈని వెంటనే నియమించాలి

### రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు రంజిత్ కుమార్ గౌడ్..

### సర్పంచుల సంఘం అధ్యక్షుడు సంతోష్ నాయక్..

**మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 3(వార్త వేదిక సూర్య ):**



నవాబుపేట మండలంలో గత నాలుగు నెలలుగా పంచాయతీరాజ్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (పి అర్ ఏఈ ) పోస్టు ఖాళీగా ఉండటంతో మండల పరిధిలోని 42 గ్రామాల్లో అభివృద్ధి పనులు పూర్తిగా నిలిచిపోయాయని రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు రంజిత్ కుమార్ గౌడ్, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు సంతోష్ నాయక్ తెలిపారు. ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించారు. సంతోష్ నాయక్ మాట్లాడుతూ, జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి చొరవతో మంజూరైన ఎస్‌డీఎఫ్ నిధులు రూ.2 కోట్లు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.1 కోటి, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.1 కోటి సహా మొత్తం రూ.4 నుంచి రూ.5 కోట్ల మేర నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ, పంచాయతీరాజ్ ఏఈఈ లేకపోవడంతో అభివృద్ధి పనులు ముందుకు సాగడం లేదని తెలిపారు. ఏఈఈ పోస్టు ఖాళీగా ఉండటంతో సాంకేతిక అనుమతులు మంజూరు చేయడం, అంచనాలు (ఎస్టిమేట్స్ ) సిద్ధం చేయడం, ఎం-బుక్ (ఎం - బుక్ ) నమోదు చేయడం, బిల్లులు సమర్పించడం వంటి కీలక ప్రక్రియలు పూర్తిగా నిలిచిపోయాయని పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకుని నవాబుపేట మండలానికి వెంటనే పంచాయతీరాజ్ ఏఈఈని నియమించాలని లేదా డిప్యుటేషన్‌పై అధికారిని పంపించాలని సర్పంచుల సంఘం ప్రతినిధులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల సంఘం ఉపాధ్యక్షుడు రంజిత్ కుమార్ గౌడ్, మండల సర్పంచుల సంఘం ప్రధాన కార్యదర్శి మల్లేష్ గౌడ్, కోశాధికారి శంకరయ్య, సర్పంచులు రవికిరణ్, రవణీల సుమన్, మౌనిక బాలరాజు, రత్నమ్మ రాజేష్ నాయక్, నవనీత రవి, సేవ్య నాయక్, రవి, కుమార్ తదితరులు పాల్గొని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

# ఆగస్టు 10న జైల్ భరో



### కార్మిక, రైతు సంఘాల పిలుపు...

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 3 (వార్త వేదిక సూర్య ):**

క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ఆగస్టు 10న నిర్వహించనున్న జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సెంట్రల్ ట్రేడ్ యూనియన్లు, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. సోమవారం సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దిప్లా నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సంయుక్త సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర నాయకుడు కిల్లే గోపాల్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకుడు ఏ. రాములు, రైతు సంఘం రాష్ట్ర నాయకుడు సీహెచ్ రామచందర్, ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు రాములు యాదవ్, టీఎన్‌టీయూసీ నాయకుడు డి. రాములు, ఏఐటీయూసీ నాయకుడు దేవేందర్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కడియాల మోహన్, జిల్లా కార్యదర్శి జగన్, టీయూసీఐ జిల్లా కార్యదర్శి సాంబశివుడు తదితరులు పాల్గొని ప్రసంగించారు. నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా, కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులకు వ్యతిరేకంగా విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలతో సాధించిన దేశ స్వాతంత్ర్యాన్ని విదేశీ సంస్థలకు తాకట్టు పెట్టే విధానాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో కార్పొరేట్ శక్తులు, పెట్టుబడిదారులు, మతోన్మాద శక్తులకు వ్యతిరేకంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, ప్రజాస్వామ్యవాదులు ఐక్యంగా పోరాడాలని వారు అన్నారు. గ్రామాలు, బస్తీలు, పారిశ్రామిక ప్రాంతాల్లో విస్తృత ప్రచారం నిర్వహించి, పెద్ద ఎత్తున కార్మికులు, రైతులు, కూలీలను సమీకరించి జిల్లా కేంద్రంలో జరిగే జైల్ భరో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి వై. లక్ష్మయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు బి. చంద్రకాంత్, వి. కురుమూర్తి, తెలుగు సత్తయ్య, వర్ధగాలన్న, గోనెల రాములు, వరద లక్ష్మయ్య, మున్సిపల్ యూనియన్ నాయకుడు కృష్ణ, బీఆర్టీయూ ఆటో నాయకుడు నగేష్ తదితరులు పాల్గొన్నారు.



# మహబూబ్‌నగర్




## ఎన్‌టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో జాతీయ రసాయన శాస్త్ర దినోత్సవం నిర్వహణ..

**మహబూబ్ నగర్ బ్యూరో, ఆగస్టు 3(వార్త వేదిక సూర్య ):**

భారత రసాయన శాస్త్ర పితామహుడు ఆచార్య ప్రఫుల్ల చంద్ర రే 165వ జయంతిని పురస్కరించుకుని మహబూబ్‌నగర్‌లోని ఎన్‌టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల (స్వయంప్రతిపత్తి) రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ రసాయన శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ అమీనా ముంతాజ్ జహాన్ మాట్లాడుతూ, ఆచార్య ప్రఫుల్ల చంద్ర రే భారతదేశంలో రసాయన శాస్త్ర అభివృద్ధికి, విద్యా రంగానికి, స్వదేశీ రసాయన పరిశ్రమ స్థాపనకు చేసిన విశేష సేవలను వివరించారు. యువతలో శాస్త్రీయ దృక్పథం, పరిశోధనా ఆసక్తి, సృజనాత్మకత మరియు ఆవిష్కరణలను పెంపొందించాల్సిన అవసరాన్ని ఆమె నొక్కి చెప్పారు.

జాతీయ రసాయన శాస్త్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన మోడల్ మేకింగ్ మరియు పోస్టర్ ప్రజెంటేషన్ పోటీల్లో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను డాక్టర్ అమీనా ముంతాజ్ జహాన్ అభినందిస్తూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి శాస్త్రీయ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో రసాయన శాస్త్ర విభాగ అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొని జాతీయ రసాయన శాస్త్ర దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## అప్లై చేసిన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలి: టిడబ్ల్యూజేఎఫ్...

### త్వరలో జిల్లా కలెక్టర్‌ను కలవనున్న టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు..

### జాప్యం సరికాదని 'ఛలో కలెక్టరేట్'కు పిలుపు..

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 3 (వార్త వేదిక సూర్య):**



మహబూబ్‌నగర్ జిల్లాలో అక్రిడిటేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి వర్కింగ్ జర్నలిస్టుకు వెంటనే కార్డులు జారీ చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (టీ డబ్ల్యూ జె ఎఫ్ ) నాయకులు ప్రభుత్వాన్ని, జిల్లా అధికారులను డిమాండ్ చేశారు. ఈ అంశంపై త్వరలో జిల్లా కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేయనున్నట్లు ప్రకటించారు.

సోమవారం నిర్వహించిన సమాలోచన సమావేశంలో టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. బండి విజయ్ కుమార్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గండీటి నరసింహ, జిల్లా కార్యదర్శి మొలకలపల్లి గోపాల్ మహారాజ్, నాయకుడు కోడి సుకుమార్ మాట్లాడుతూ, ఇప్పటికే కొందరు జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు అందజేసినా, ఇంకా మండలాల నుంచి దరఖాస్తు చేసుకున్న అనేక మంది జర్నలిస్టులకు కార్డులు అందక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు.

అక్రిడిటేషన్ కార్డుల కోసం జర్నలిస్టులు మండలాల నుంచి జిల్లా కేంద్రంలోని డీపీఆర్‌వో కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందని, కొందరికి కార్డులు ఇచ్చి మరికొందరిని నిరీక్షింపజేయడం సమంజసం కాదని వారు పేర్కొన్నారు. ఈ జాప్యం కొనసాగితే టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ఛలో కలెక్టరేట్' కార్యక్రమం చేపట్టడం తప్పదని హెచ్చరించారు.

డా. బండి విజయ్ కుమార్ మాట్లాడుతూ, అక్రిడిటేషన్ కార్డుల మంజూరులో సమానత్వం పాటించాలని, జిల్లా వ్యాప్తంగా దరఖాస్తు చేసుకున్న ప్రతి అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టుకు ఒకేసారి కార్డులు అందించాలని కోరారు. గతంలో ఒకేసారి కార్డులు పంపిణీ చేసే విధానం ఉండేదని, ప్రస్తుతం జాప్యం వల్ల జర్నలిస్టుల్లో అసంతృప్తి పెరుగుతోందని అన్నారు.

ప్రభుత్వం, జిల్లా అధికారులు ఎలాంటి జాప్యం లేకుండా ఎలక్ట్రానిక్ మీడియా, లోకల్ ఛానళ్లతో సహా అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేసి సమస్యకు వెంటనే పరిష్కారం చూపాలని టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు.

# న్యాయవాది హత్య కేసు నిందితులను కఠినంగా శిక్షించాలి

### పాలమూరు బార్ అసోసియేషన్...

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 3 (వార్త వేదిక సూర్య ):**

కొల్లాపూర్‌లో న్యాయవాది మల్లయ్యపై దాడి చేసి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని పాలమూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆనంద్‌రావు డిమాండ్ చేశారు.

సోమవారం జిల్లా కోర్టులో న్యాయవాదులందరూ తమ విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కోర్టు నుంచి తెలంగాణ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించి, నిందితులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా ఆనంద్‌రావు మాట్లాడుతూ, తెలంగాణలో అడ్వకేట్



ప్రొటెక్షన్ యాక్ట్ అమల్లోకి వచ్చినప్పటికీ న్యాయవాదులపై దాడులు ఆగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం, పోలీసులు ప్రత్యేక చొరవ తీసుకుని నిందితులకు కఠిన శిక్ష పడేలా చర్యలు చేపట్టాలని కోరారు.

అవసరమైన సందర్భాల్లో న్యాయవాదులు కోరినప్పుడు ప్రత్యేక భద్రత కల్పించాలని, ఈ హత్య వెనుక ఎంతటి వ్యక్తులు ఉన్నా వారిని వదిలిపెట్టకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మృతుడు న్యాయవాది మల్లయ్య కుటుంబానికి ప్రభుత్వం తగిన న్యాయం చేసి అన్ని విధాలా ఆదుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పాలమూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఆనంద్‌రావు, వైస్ చైర్మన్ వెంకటయ్య, ప్రధాన కార్యదర్శి డబ్బుల నర్సింహారెడ్డి, సీనియర్ న్యాయవాదులు చంద్రమౌళి, ఎన్‌పీ వెంకటేష్, బెక్కం జనార్దన్, అనంతరెడ్డి, అనిల్‌కుమార్, కమిటీ సభ్యులు ఉమా మహేశ్వరి, ఎన్‌పీ నేహాశ్రీతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY


# స్థానిక పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

**- గడ్డం వెంకటేష్, పల్లె మధుకృష్ణ**

**డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు**

**చౌటుప్పల్ ఆగస్టు 3 వార్తా వేదిక సూర్య**

చౌటుప్పల్ మండల వ్యాప్తంగా ఉన్న పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పల్లె మధుకృష్ణ గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు. చౌటుప్పల్ మండల కేంద్రంలో మండల మహాసభలో ముఖ్యాతిదులుగా పాల్గొని మాట్లాడుతూ చౌటుప్పల్ మండలం చుట్టూ అనేక పరిశ్రమలు ఉన్నాయి అట్టి పరిశ్రమలలో స్థానిక యువతకు ఉద్యోగాలు ఇవ్వడంలో యాజమాన్యాలు సుముఖత చూపడం లేదని బయట ప్రాంతం నుండి ఒరిస్సా బీహార్ మధ్యప్రదేశ్ ఉత్తర ప్రదేశ్ అనేక ప్రాంతాల నుండి వలస కూలీలను తీసుకువచ్చి స్థానిక యువతకు న్యాయం చేస్తున్నారని తీసుకు వచ్చిన వలస కూలీలకు చాలీచాలని వేతనాలు ఇస్తూ పరిశ్రమలు నడుపుతున్నారని వారు అన్నారు. ప్రభుత్వం నిబంధనల ప్రకారం స్థానిక పరిశ్రమలలో స్థానిక యువతకు 60 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఉన్న ప్రభుత్వ నిబంధనలను తుంగలోకి స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వకుండా పరిశ్రమల యాజమాన్యాలు మొండిగా ఉన్నాయని వారన్నారు. మండలం వ్యాప్తంగా అనేకమంది నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలు లేక హైదరాబాదు లాంటి మహానగరాలకు వెళ్లి షాపులలో గుమస్తాలుగా పనిచేస్తున్నారని వారు అన్నారు. ప్రస్తుతం వ్యవసాయ మార్కెట్లో హమాలీ కూలీలుగా పనిచేస్తున్నారని వారు అన్నారు. అధికారంలోకి రాకవయందు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి కేవలం 67,472 ఉద్యోగాలు మాత్రమే భర్తీ చేసిందని వారు అన్నారు. నిరుద్యోగ యువతపై రాష్ట్ర ప్రభుత్వానికి కనీసం చిత్తశుద్ధి లేదని నిరుద్యోగ భృతిని ఇప్పటివరకు అమలు చేసిన పాపాన పోలేదని వారు అన్నారు. చదువుకున్న




నిరుద్యోగులు ఉన్న కనీసం ప రిశ్రమలలో ఉపాధి అవకాశాలు లేకపోవడంతో యువత పక్కదారులు పడుతున్నారని వారు అన్నా రు. వెంటనే స్థానిక పరిశ్రమలలో స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. మండల అధ్యక్షులు బోదాసు నరేష్ వీరితోపాటు రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు రత్నం శ్రీకాంత్, నత్తి నరేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు తిగుళ్ల శ్రీనివాస్ నాయకులు పల్లె శివకుమార్, గండని లక్ష్మీపతి, జంగిలి సాయి, మానే కుమారస్వామి, దబ్బటి భాను, వనం విజయ్ కుమార్, గంగాదేవి రాజు, సాయి, తొర్పునూరి మల్లేశం, పాపగళ్ళ హరీష్, మాధగోని లింగస్వామి, నక్క లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



# యాదాద్రి భువనగిరి

# 444 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను వెంటనే అప్పగించాలని బీఆర్ఎస్ నిరసన

**భువనగిరి టౌన్ ఆగస్టు 03. వార్త వేదిక సూర్య :** భువనగిరి పురపాలక సంఘం పరిధిలో గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో బీ ఆర్ ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి కృషితో నిర్మించిన 444 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అప్పటి జిల్లా కలెక్టర్, ఆర్డీవో, తహసీల్దార్ (ఎమ్మార్వో) తదితర అధికారుల సమక్షంలో అర్హులైన లబ్ధిదారులకు లాటరీ విధానంలో కేటాయించారని బీఆర్ఎస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ లాటరీ అనంతరం పలుమార్లు విచారణలు నిర్వహించి అర్హులుగా గుర్తించిన వారికి పట్టాలు కూడా అందజేశారని పేర్కొన్నారు. అదేవిధంగా గత ప్రభుత్వంలో కులవృత్తుల వారికి వారి పేర్లపై విద్యుత్ మీటర్లు ఉంటే ఉచిత విద్యుత్ అందించేందుకు అవకాశం కల్పించారని, ఆ పథకం కింద మీటర్లు పొందిన వారిని ఇప్పుడు ఇల్లు ఉన్నట్టుగా పరిగణించి అనర్హులుగా ప్రకటించే ప్రయత్నాలు జరుగుతున్నాయని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మున్సిపల్ కమిషనర్‌కు అందజేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫోర్ లీడర్ చేన్న స్వాతి మహేష్. పట్టణ అధ్యక్షుడు ఏవి కిరణ్. పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి. బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, సిపిఐఎం పార్టీ నాయకులు. బీ ఆర్ స్ పార్టీ నాయకులు, కార్యకర్తలు డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# దళిత సంక్షేమ హామీలు అమలు చేయాలి

**- డీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో నిరసన**

**భువనగిరి టౌన్ ఆగస్టు 03 వార్త వేదిక సూర్య**

దళితుల సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తోందని ఆరోపిస్తూ, ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను పునరుద్ధరించి ప్రతి పేద దళిత కుటుంబానికి ఇల్లు నిర్మించి ఇవ్వాలని దళిత హక్కుల పోరాట సమితి (డీహెచ్‌పీఎస్) యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట డీహెచ్‌పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించిన అనంతరం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షురాలు ఇంజి హేమలత, జిల్లా ప్రధాన కార్యదర్శి జిట్టా రాములు మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో దళితులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేయకపోవడం బాధాకరమన్నారు. ఎస్సీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, అసైన్డ్ భూములకు పూర్తి రక్షణ కల్పించాలని, రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో దళితులకు ప్రాధాన్యత ఇవ్వాలని వారు కోరారు. అలాగే పెండింగ్‌లో ఉన్న ఇండ్ల స్థలాలను వెంటనే మంజూరు చేసి ప్రతి పేద దళిత కుటుంబానికి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు అందించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులను ఇతర అవసరాలకు మళ్లించకుండా దళితుల అభివృద్ధికే వినియోగించాలని, గ్రామాల్లో దళితవాడల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఇండస్ట్రియల్ రుణాల సబ్సిడీని వెంటనే విడుదల చేయడంతో పాటు, పోడు భూములను సాగు చేస్తున్న దళిత రైతులకు తక్షణమే పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళితుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వీడి వెంటనే చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని డీహెచ్‌పీఎస్ నాయకులు హెచ్చరించారు. ఈ




కార్యక్రమానికి ప్రజా నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ నాయకులు పిట్టల శంకర్, పోతూ ప్రవీణ్, మామిడికాయల నరసింహ, చెడె సుందరయ్య, గుండెపు వెంకటయ్య, వాసం గాలయ్య, వెంకన్న, ధనమ్మ, స్వామి, ముత్యాలు, జంగయ్య, శ్యాగ జానూ, మనోహర, శ్రీను, రాములు, అండాలు, వసంత తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు సకాలంలో అనుమతులు ఇవ్వాలి

**- కలెక్టర్ అనురాగ్ జయంతి**

**భువనగిరి టౌన్ ఆగస్టు 03, వార్త వేదిక సూర్య :** యాదాద్రి జిల్లాలో కొత్త పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన అనుమతులను సకాలంలో మంజూరు చేసి పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అధికారులను ఆదేశించారు. సోమవారం సమావేశం హాల్‌లో టీఎస్-ఐపాస్ కమిటీ సభ్యులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, హెచ్ఎండీఏ (హెచ్ ఎం డి ఏ ), కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ ) అధికారులు పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిశీలించి క్లియర్ చేయాలని సూచించారు. అనంతరం డీఐపీసీ (డి ఐ పి సి ) పరిధిలోని అంశాలను సమీక్షించిన కమిటీ, ఏడు మంది ఎస్టీ లబ్ధిదారులకు రాయితీ మంజూరుకు ఆమోదం తెలిపింది. అలాగే నాలుగు పరిశ్రమలకు అవసరమైన ముడి పదార్థాల (రా మెటీరియల్) మంజూరుకు కూడా ఆమోదం లభించింది. ఎస్టీ లబ్ధిదారులకు సుమారు రూ. 17.50 లక్షల రాయితీని కమిటీ సభ్యులతో చర్చించి ఆమోదించినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ రవీందర్, రవాణా శాఖ అధికారి నరేష్‌తో పాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# తల్లిపాలన ప్రతి శిశువుకు తొలి హక్కు

**వలిగొండ :ఆగస్టు 3 ( వార్తా వేదిక సూర్య )** వలిగొండ మండల పరిధిలోని గోరిగూడెం పులిగిల్ల గ్రామంలో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లిపాలు వారోత్సవాలు ప్రతి సంవత్సరం ఆగస్టు 1 నుండి 7 వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తారు. తల్లిపాల శిశువుకు అమృతము లాంటివి పుట్టిన మొదటి ఆరు నెలల వరకు బిడ్డకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలి ఇవి బిడ్డ ఎదుగుదలకు రోగ నిరోధిక శక్తిని చాలా ముఖ్యం తల్లిపాల మొదటి మురిపాల బిడ్డకు అంటు వ్యాధుల నుండి రక్షణ ఇస్తాయి బిడ్డ యొదడు ఎదుగుదల వేగంగా జరుగుతుంది జీర్ణవ్యవస్థ స్థాపిగా సాగుతుంది పిల్లలు సక్రమైన అభివృద్ధికి తల్లిపాలు చాలా అవసరము బిడ్డకు పోషకాహారాన్ని ఇవ్వడం మాత్రమే కాదు తల్లి బిడ్డల బంధాన్ని పెంచుతుందని అంగన్వాడీ టీచర్స్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు, ఆయాలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.



# మాటూరు విద్యార్థులకు ఉపకార వేతన పరీక్ష పుస్తకాల పంపిణీ

**పూర్వ విద్యార్థి ఆర్థిక సహకారం**

**దాతలను అభినందించిన ప్రధానోపాధ్యాయుడు**

**మోటకొండూరు, ఆగస్టు 2(వార్త వేదిక సూర్య):-** మాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు జాతీయ ఉపకార వేతన పరీక్ష (ఎన్ఎంఎంఎస్) పఠన సామగ్రిని సోమవారం పంపిణీ చేశారు. పాఠశాల పూర్వ విద్యార్థి కోలా వెంకటేష్ ఆర్థిక సహకారంతో సమకూర్చిన ఈ పుస్తకాలను ఆయన తండ్రి కోలా చంద్రమౌళి చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీరవెల్లి శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహించేందుకు గ్రామస్థులు ముందుకు రావడం అభినందనీయమన్నారు. పూర్వ విద్యార్థి కోలా వెంకటేష్ గత వారమే విద్యార్థులందరికీ గుర్తింపు కార్డులు అందించడంతో పాటు, ఇప్పుడు ఉపకార వేతన పరీక్షకు ఉపయోగపడే పుస్తకాలు ఇవ్వడం సంతోషకరమని పేర్కొన్నారు. దాతలను సంప్రదించి, విద్యార్థులకు అవసరమైన పఠన సామగ్రిని సమకూర్చడంలో ప్రత్యేక చొరవ చూపిన పాఠశాల గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు ఇల్లెందుల నరేందర్‌ను ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## తొలి దశ ఉద్యమకారునికి నివాళులర్పించిన ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్

**వలిగొండ, ఆగస్టు 3 ( వార్తా వేదిక సూర్య) :** ఉద్యమకారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు గంధ మల్ల బాలయ్య గుండెపోటుతో సోమవార తెల్లవారుజామున మరణించగా ఆయనకి ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉద్యమకారుల ఫోరం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన స్వగ్రామంలో జరిగిన అంతిమయాత్రలో పాల్గొని ఆయన పార్థివ దేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన మాట ప్రకారం మేనిఫెస్టోలో పొందుపరచిన హామీలను వెంటనే అమలు చేసి ఉద్యమకారులను ఆదుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడు శీలం స్వామి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు జోగు అంజన్న, మొగుళ్ళ శ్రీనివాస్, పలుసం రమేష్, ఉద్యమకారుల ఫోరం మండల అధ్యక్షుడు మారగోని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బత్తిని సహదేవ్ గౌడ్, సాయిని యాదగిరి బొడిగెసుదర్శన్, ఐటిపాముల పుష్పమ్మ, మల్లం వెంకటేశం, ఎక్కలదేవి శ్రీనివాస్ ,కదిరేని స్వామి, కన్నె కంటి శ్రీనివాస చారి, కొత్త రామ చందర్ ,దండ మల్లికార్జున్ ,కొండూరు సత్తయ్య, పల్లెర్ల రామచంద్రం, దండ మల్లికార్జున్,ఎదురుగట్ల యాదగిరి, సందయ్య, లక్ష్మయ్య, ఎడవల్లి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



# భువనగిరిలో ముస్తఫా చికెన్ మార్కెట్ లో లక్కీడ్రా

**భువనగిరి టౌన్ ఆగస్ట్ 03, వార్త వేదిక సూర్య**

భువనగిరి పట్టణంలో ముస్తఫా చికెన్ మార్కెట్‌లో ప్రతి నెల నిర్వహించే లక్కీ డ్రా కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్‌పర్సన్ తంగెళ్లపల్లి శ్రీవాణి రవికుమార్ హాజరై లక్కీ డ్రాను నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటి బహుమతిగా వాషింగ్ మెషీన్‌ను నిధి పాప గెలుచుకోగా, రెండో బహుమతిగా ట్రాలీ బ్యాగ్‌లను ఐదుగురు విజేతలు సొంతం చేసుకున్నారు. మూడో బహుమతిగా 10 మంది బ్యాగ్‌లను గెలుచుకున్నారు. విజేతలకు నిర్వాహకులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చికెన్ షాప్స్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ మీరా మాట్లాడుతూ ముస్తఫా చికెన్ మార్కెట్‌లో ప్రతి కిలో చికెన్ కొనుగోలుపై ఒక లక్కీ డ్రా కూపన్ అందజేస్తున్నామని, వినియోగదారులను ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ప్రతి నెల నిరంతరంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండీ జహంగీర్, అంగడి నాగరాజు, ఇక్బాల్ చౌదరి. ఇర్షాద్, ఇందూరి ఇబ్రహీం, హాఫిజ్. ఫరీద్, వెంకటేష్, అమీన్, మైమన్ అశోక్‌తో పాటు చికెన్ షాప్స్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ మీరా తదితరులు పాల్గొన్నారు.



# యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం.. క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**- ముఖ్యఅతిథిగా పాల్గొన్న**

**మున్సిపల్ చైర్మన్. జిల్లా గ్రంధాలయ చైర్మన్**

**భువనగిరి టౌన్ ఆగస్టు 03, వార్త వేదిక సూర్య :**

యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని యాదాద్రి భువనగిరి జిల్లా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్‌ను సోమవారం భువనగిరి జిల్లా కేంద్రంలో ఘనంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భువనగిరి మున్సిపాలిటీ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి. జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఎండి అవేస్ ఉల్ రహమాన్

టోర్నమెంట్‌ను ప్రారంభించారు క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ యువతలో క్రీడాస్ఫూర్తి, క్రమశిక్షణ, ఐకమత్య భావం పెంపొందించడంలో ఇటువంటి క్రీడా పోటీలు కీలక పాత్ర పోషిస్తాయని ఆమె పేర్కొన్నారు. జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మంగ ప్రవీణ్ మాట్లాడుతూ, యువజన కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని యువతను ఒకే వేదికపైకి తీసుకువచ్చి క్రీడలను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఈ టోర్నమెంట్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా గ్రంధాలయ చైర్మన్ మాట్లాడుతూ క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలు, పోటీతత్వాన్ని పెంపొందిస్తాయని అన్నారు. యువత క్రీడలను జీవితంలో భాగంగా చేసుకుని శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఇలాంటి క్రీడా పోటీలు యువతలోని ప్రతిభను వెలికితీసేందుకు వేదికగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, కౌన్సిలర్ పోలిశెట్టి అనిల్, అంగడి నాగరాజు, జహంగీర్, సోమయ్య, కొల్లూరి రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.



# కస్తూర్బా పాఠశాలలో బాలల హక్కులపై అవగాహన

**- బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు కృషి చేయాలి**

**- గుడ్ టచ్, బ్యాడ్ టచ్'పై విద్యార్థినులకు దిశానిర్దేశ**

**- సీడబ్ల్యూసీ, 'స్కోప్' సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో సదస్సు**




**ఆలేరు నియోజకవర్గ/వార్త వేదిక సూర్య :-** ఆత్మకూరు మండల కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాల, కళాశాలలో బాలల సంక్షేమ కమిటీ (సీడబ్ల్యూసీ), 'స్కోప్' స్వచ్ఛంద సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం బాలల హక్కులు, రక్షణ చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రత్యేకాధికారి (ఎస్ఓ) పద్మ అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో విద్యార్థినులకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా లీగల్ ఎయిడ్ క్లినిక్ ప్రతినిధి కానుగంటి శ్రీశైలం, స్కోప్ సంస్థ మండల కోఆర్డినేటర్ కురిమేటి యాదయ్య మాట్లాడుతూ.. సమాజంలో బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలన్నారు. బాలికలు 'గుడ్ టచ్, బ్యాడ్ టచ్'ల మధ్య వ్యత్యాసాన్ని గ్రహించాలని, మానసిక లేదా శారీరక వేధింపులు ఎదురైనప్పుడు భయపడకుండా ఉపాధ్యాయులకు లేదా తల్లిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. ఏదైనా ఆపద లేదా వేధింపులు ఎదురైనప్పుడు తక్షణ సహాయం కోసం 1098, 100, 108, 112 తదితర ఉచిత హెల్ప్‌లైన్ నంబర్లను సంప్రదించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో సీడబ్ల్యూసీ ప్రతినిధులు శ్వేత, శ్రీకాంత్, పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

# రైతుల సమస్యల పరిష్కారానికే 'కిసాన్ సంఘ్' పోరాటం

**- మండల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక**

**- రాష్ట్ర ఉపాధ్యక్షుడు పన్యాల వెంకట్ రెడ్డి**

**మోటకొండూరు, ఆగష్టు 3(వార్త వేదిక సూర్య):-**

రైతుల సమస్యల పరిష్కారానికి భారతీయ కిసాన్ సంఘ్ నిరంతరం పోరాటం చేస్తూ రైతులకు అండగా ఉంటుందని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు పన్యాల వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం మోటకొండూరు మండల శాఖ ఆధ్వర్యంలో రైతుల సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు పోకల యాదగిరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి పన్యాల వెంకట్ రెడ్డి ముఖ్య వక్తగా హాజరై మాట్లాడారు. రైతుల శ్రేయస్సు కోసమే కిసాన్ సంఘ్ పనిచేస్తోందని తెలిపారు. సమావేశంలో పాల్గొన్న మండల వ్యవసాయ శాఖ అధికారి (ఏఓ) మాధవిలత మాట్లాడుతూ.. రైతులకు వ్యవసాయ శాఖ పరంగా అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి బౌరంపేట మల్లారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు దంతూరి కుమార్ గౌడ్, జిల్లా కార్యదర్శి ఐలేష్ కుమార్, ఆఫీస్ కార్యదర్శి రావి నర్సింహారెడ్డి, కార్యవర్గ సభ్యుడు పడమటి నరసింహారెడ్డితో పాటు సుమారు 150 మంది రైతులు పాల్గొన్నారు.



**- ఏకగ్రీవంగా నూతన కమిటీ ఎన్నిక**

ఈ సమావేశంలో భారతీయ కిసాన్ సంఘ్ మోటకొండూరు మండల నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడువేల్పుల శ్రీరాములు, ఉపాధ్యక్షులు ఆకవరం ఎలక్షన్ రెడ్డి, నల్లమాస చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి పోతిరెడ్డి స్కైలాబ్ రెడ్డి, కార్యదర్శి గండి పురుషోత్తం రెడ్డి, మహిళా కార్యదర్శి కొమురెల్లి ప్రేమలత లు ఎన్నికయ్యారు

వార్త వేదిక సూర్య VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2, సంచిక : 76 || మంగళవారం || ఆగస్టు, 4, 2026



# యాదాద్రి భువనగిరి

# శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయంలో గణపతి పూజ పూర్ణాహుతి పూజలు

**చౌటుప్పల్ ఆగస్టు 3 వార్తా వేదిక సూర్య** యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ మండలంలోని దండు మల్కాపురం గ్రామంలో ని శ్రీ ఆందోల్ మైసమ్మ దేవాలయంలో 21వ బోనాల ఉత్సవాలు సోమవారం ఆందోల్ మైసమ్మ దేవాలయంలో ముగింపు ఉత్సవాలలో భాగంగా సోమవారం గణపతి పూజ పూర్ణాహుతి అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహక అధికారి సల్వాది మోహన్ బాబు మాట్లాడుతూ ఈ ఉత్సవాలకు సహకరించిన అన్ని ప్రభుత్వ శాఖ అధికారులకు మరియు ఆలయ సిబ్బందికి మరియు గ్రామ ప్రజలకు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఈ సంవత్సరము ఆందోల్ మైసమ్మ బోనాల ఉత్సవాలు ఘనంగా నిర్వహించామని అలాగే భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆందోళన మైసమ్మ దేవాలయం చైర్మన్ కంచర్ల అశ్విని రెడ్డి, సంతోష్ మాత దేవాలయ కార్యనిర్వాహక అధికారి అలుగుబెల్లి సత్తిరెడ్డి మరియు ఆందోల్ మైసమ్మ దేవాలయ డైరెక్టర్లు, ధర్మకర్తల మండలి సభ్యులు ఈడుదుల బాబు, బేతాళ నరసింహ, సిద్దిపేట ఆనందరెడ్డి, వెంకిర్యాల శివ, బాలగోని శ్రీకాంత్ గౌడ్, బొంతల యువరాజ్, మన్నె మహేందర్ రెడ్డి, దౌడీ రాజేష్ పన్నాల, మహేందర్ రెడ్డి, ధేప రాజీవ,పంతంగి రమేష్, జొన్నగంటి దాసు,చిట్టెంపల్లి సబిత, వల్లూరి శివప్రసాద్ శర్మ మరియు గ్రామ ప్రముఖులు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





## జైల్ భరో కార్యక్రమం జయప్రదానికై బైక్ ర్యాలీ



**చౌటుప్పల్ ఆగస్టు 3 వార్తా వేదిక సూర్య.** జైల్ బరో కార్యక్రమం జయప్రద కి సోమవారం చౌటుప్పల్ లో బైక్ ర్యాలీ జయప్రదం చేయాలని కార్మిక సంఘాలతో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఎండి పాషా, సిఐటియు జిల్లా కోశాధికారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ లకు వ్యతిరేకంగా, దేశవ్యాప్తంగా కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై జైల్ భరో, కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. కావున ఆ కార్యక్రమానికి కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు గంగాదేవి సైదులు, ప్రజానాట్యమండలి జిల్లా ఉపాధ్యక్షులు గోశిక కరుణాకర్, ప్రజా సంఘాల నాయకులు చీరిక సంజీవరెడ్డి, ఆకుల ధర్మయ్య, బొడ్డు అంజిరెడ్డి, చింతల సుదర్శన్, చీమ కండ్ల శ్రీరాములు, బత్తుల దాసు, కలకుంట్ల శివ, జొన్న కంటి దేవయ్య, తూర్పునూరు మల్లేశం, రాపోలు పద్మ, చెరుకు లక్ష్మమ్మ, శ్రీనివాస్ రెడ్డి, యాట ముత్యాలు, పబ్బతి పుల్లయ్య, సప్పిడి శ్రీనివాసరెడ్డి, పాల్గొనడం జరిగింది.

## ఒక్క అరక.. రెండు గుంటికలు

**మోత్కూరు, ఆగష్టు 03 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని రాజన్నగూడెం గ్రామానికి చెందిన బత్తుల యాదగిరి పత్తి చేనులో సోమవారం పత్తి సాగు పనులను కప్పే లక్ష్మణ్,గౌల ఉప్పలయ్య తమ పశువులతో ఉత్సాహంగా ప్రారంభించారు. ఒక్కటే కాడికి రెండు అరకలను జతచేసి సంప్రదాయ పద్ధతిలో దున్నుతూ వినూత్నంగా వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు. ఇటీవల కురిసిన వర్షాలకు భూమిలో పత్తి సాగుకు అనుకూల తేమ ఏర్పడిందని రైతులు తెలిపారు. ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసి, మంచి దిగుబడి వస్తుందనే ఆశాభావాన్ని వారు వ్యక్తం చేశారు.



## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు




**ఆత్మకూరు (ఎం), ఆగస్టు 03, (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలంలోని ఆత్మకూర్-1 అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు, అన్నప్రాసన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బిసు ధనలక్ష్మి పాల్గొని వారు మాట్లాడుతూ... బిడ్డ పుట్టిన గంటలోనే తల్లిపాలు అందించడం అత్యంత ముఖ్యమని తెలిపారు. పాపాయికి ఆరు నెలల వయస్సు వచ్చేవరకు ఎలాంటి ఇతర ద్రవాహారాలు ఇవ్వకుండా కేవలం తల్లిపాలు మాత్రమే పట్టాలని సూచించారు. తల్లిపాలు బిడ్డకు సంపూర్ణ ఆహారమని, ఇవి పిల్లల్లో రోగ నిరోధక శక్తిని, మేధాశక్తిని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని వివరించారు. అనంతరం ప్రభుత్వం ద్వారా అంగన్‌వాడీ చిన్నారులకు అందించిన దుస్తులను, అలాగే ఆడపిల్లలకు జన్మనిచ్చిన బాలింత తల్లులకు చీరలను, చిన్నారులకు ప్లేట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ ఉపాధ్యాయురాలు వి. నాగమ్మ, ఆశా కార్యకర్తలు కే. పద్మ, కే. అలివేలు, చిన్నారులు, బాలింతలు, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థికి చేయూత అందించిన జెవైజె ఫౌండేషన్‌కు సత్కారం

**భువనగిరి టౌన్ ఆగస్ట్ 03, వార్త వేదిక సూర్య :** నిరుపేద విద్యార్థి సారా సాయి మాధవ్ ఉన్నత విద్యాభ్యాసం కోసం ఆర్థిక సహాయం అందించిన జెవైజె ఫౌండేషన్ చైర్మన్, యువ నాయకుడు జడల యశిల్ గౌడ్ మరియు డాక్టర్ జడల అమరేందర్ గౌడ్‌లను విజ్ఞాన్ గ్రూప్ స్కూల్స్ చైర్మన్ డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారికి జ్ఞాపిక (మెమెంటో)ను అందజేసి, విద్యార్థుల విద్యాభివృద్ధికి అందిస్తున్న సేవలను అభినందించారు. సమాజంలోని నిరుపేద విద్యార్థులకు అండగా నిలుస్తూ విద్యకు ప్రోత్సాహం అందిస్తున్న జెవైజె ఫౌండేషన్ సేవలు అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన్ గ్రూప్ స్కూల్స్ కరస్పాండెంట్ పగిడాల పురేందర్ రెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ రాము తదితరులు పాల్గొన్నారు.



## ఆగష్టు 22,23,24తేదీలలో రాష్ట్ర 4వ మహాసభలు

**- జిల్లా అధ్యక్షుడు మద్దెపురం రాజు పిలుపు**




**చౌటుప్పల్, ఆగస్టు 3 వార్తా వేదిక సూర్య.:** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా చెంగిచెర్లలో ఆగష్టు 22,23,24 తేదీలలో జరగనున్న గొర్రెలు,మేకల పెంపకందార్ల సంఘం రాష్ట్ర 4వ మహాసభలను విజయవంతం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా జి ఎం పి ఎస్ అధ్యక్షుడు మద్దెపురం రాజు పిలుపునిచ్చారు. సోమవారం చౌటుప్పల్ పట్టణంలో రెవిన్యూ డివిజన్ స్థాయి ప్రాంతీయ సమావేశం కొండె శ్రీశైలం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు మద్దెపురం రాజు మాట్లాడుతూ గొర్రెలు,మేకల పెంపకందారులు తరతరాలుగా వృత్తి చేసుకుంటూ సమాజానికి పోషకాహారం అందిస్తున్నా, సామాజికంగా,ఆర్థికంగా,రాజకీయంగా వెనుకబడి ఉన్నారని అన్నారు. గత 30 సంవత్సరాలుగా గొర్రెల కాపరులను చైతన్యప రుస్తూ వారి హక్కుల కోసం పోరాడి అనేక ఫలితాలు సాధించిందని తెలిపారు. యాదాద్రి జిల్లాలో గొర్రెల కాపరులను ఐక్యం చేసి,రోడ్లపై జీవాలతో రాస్తారోకో చేసి,భూస్వాములు,పెత్తందారులను ఎదిరించి గొర్రెలు,మేకలకు ఉచితంగా మేత మేపుకునేలా 1016,559,64 జీవోలను తీసుకురావడంలో జి ఎం పి ఎస్ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. దొడ్డి కొమరయ్య వారసత్వాన్ని పునికి పుచ్చుకుని ఉమ్మడి రాష్ట్రంలోనూ నేటి తెలంగాణ రాష్ట్రంలోనూ అనేక ఉద్యమాలు నడుపుతుంది. ఈ నేపథ్యంలోనే జి.ఎం.పిఎస్ రాష్ట్ర 4వ మహాసభలు ఆగష్టు 22,23,24తేదీలలో చెంగిచెర్లలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ మహాసభలో గొర్రెల కాపరులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు ఉద్యమాలు రూపొందిస్తామని తెలిపారు. ఈ మహాసభలకు గొల్ల,కురుమలు, విద్యావంతులు ,మేధావులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జి ఎం.పి.ఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు బండారు నర్సింహ్మ,సహాయ కార్యదర్శి కొండె శ్రీశైలం,ఉపాధ్యక్షులు నారి వెంకటేష్,జిల్లా కమిటీ సభ్యులు భీమనబోయిన బాలరాజు,జెనిగల యాదయ్య,గాజుల అంజయ్య,నారి మల్లేశం,బుగ్గ లక్ష్మయ్య,గడగోటి జంగయ్య,అరిగె బీరప్ప, బెడిద రమేష్,మల్లేష్ పాల్గొన్నారు.

## 10న జరిగే జైల్ భరోని జయప్రదం చేయండి

**- సీఐటీయూ జిల్లా ఉపాధ్యాయులు గొరిగే నోములు**



**రామన్నపేట (వార్తా వేదిక సూర్య) ఆగస్టు 3 :** రామన్నపేటమండలంకక్కిరేణి క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ప్రజాసంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆగస్టు 10న నిర్వహించనున్న “జైల్ భరో” కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు గొరిగే సోములు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కక్కిరేణి గ్రామంలో కార్మికులతో కలిసి జైల్ భరో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గొరిగే సోములు మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్య సమరంలో కీలక మలుపు తిప్పిన క్విట్ ఇండియా ఉద్యమం ప్రజలకు పోరాట స్ఫూర్తిని, ఐక్యతను అందించిందన్నారు. అదే స్ఫూర్తితో నేడు ప్రజల హక్కుల పరిరక్షణ, కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, మహిళలు, యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం కర్మిక వర్గ సంఘాల ఆధ్వర్యంలో ఆగస్టు 10న “జైల్ భరో” కార్యక్రమాన్ని చేపడుతోందని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ఈ కార్యక్రమంలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, మహిళలు, యువతతో పాటు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా, వర్గ సంఘాల నాయకులు కన్నెబోయిన యాదయ్య , వేముల సైదులు , గ్రామ కార్మికులు బడే సత్తయ్య , కోట వెంకన్న , కిన్నెర రమేష్, కట్ట భిక్షం, నర్సింహ, యశోద తదితరులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులుగా గుండ మైన భాస్కర్ భార్యల వేణు

**చౌటుప్పల్ఆగస్టు3వార్తావేదికసూర్య :** చౌటుప్పల అఖిల భారత యువజన సమాఖ్య ఏ ఐ వై ఎఫ్ చౌటుప్పల్ మండల అధ్యక్ష, కార్యదర్శులుగా గుండెబోయిన భాస్కర్, బరిగెల వేణు ఎన్నికైనట్లు సోమవారం ఏ ఐ వై ఎఫ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండూరి వెంకటేష్ తెలిపారు. ఆదివారం జరిగిన సమావేశంలో ఏఐవైఎఫ్ మండల నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. వారితోపాటు ఉపాధ్యక్షులుగా బద్దుల సాయితేజ, సహాయ కార్యదర్శిగా ఉడుత రాజు కోశాధికారి గా నీళ్ల రామును ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శి మాట్లాడుతు చౌటుప్పల్ మండలంలో ఏఐవైఎఫ్ బలోపేతం కోసం కృషి చేస్తామని, యువత సమస్యలపై పోరాటాలు చేసి యువజన హక్కుల సాధన కోసం కృషి చేస్తామని అన్నారు.





## ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన సదస్సు



**మోత్కూరు, ఆగష్టు 03 ( వార్త వేదిక సూర్య ):** ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయడం ద్వారా వర్షాభావ పరిస్థితులను ప్రభావాన్ని తగ్గించుకోవడంతో పాటు రైతుల ఆదాయాన్ని స్థిరి కరించుకోవచ్చని మండల వ్యవసాయ అధికారిణి వడ్డేమాన్ కీర్తి అన్నారు. సోమవారం మండలంలోని పాలడుగులో ఎల్ ని నో ప్రభావాలు-- ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ సర్పంచ్ అంతటి భగవంత్, ఉప సర్పంచ్ దడిపల్లి సైదులు, ఏఈఓ కళ్యాణి తో పాటు.రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంగన్వాడి చిన్నారులకు యూనిఫామ్స్ పంపిణీ



**మోత్కూరు, ఆగష్టు 03 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని కొండగడపలో తల్లిపాలు వారోత్సవాలలో భాగంగా సోమవారం అంగన్వాడి బి2 కేంద్రంలో చిన్నారులకు యూనిఫామ్స్ పంపిణీ చేశారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 4వ,వార్డు కౌన్సిలర్ కొండ శోభ సోమల్లు పాల్గొని మాట్లాడుతూ అప్పుడే పుట్టిన పిల్లలకు తల్లిపాలే శ్రీరామరక్ష అని, పుట్టిన పిల్లలకు గంటలోపే ముర్రుపాలు పట్టించాలన్నారు ఈ ముర్రుపాలను గంట లోపు పట్టిస్తే వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని, పిల్లలకు ఎలాంటి వ్యాధులు రాకుండా కాపాడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ కె.అలివేలు మంగ, ఎం ఎల్ హెచ్ పి ఉమారాణి, ఆశ వర్కర్ ఎల్లమ్మ, ఏ డబ్ల్యూ హెచ్ మంగమ్మ, గర్భిణీ స్త్రీలు, బాలింతలు,తల్లులు , చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## హామీని నిలబెట్టుకోవాలి - మోడల్ స్కూల్ విద్యార్థులకు సీసీ రోడ్డు వెంటనే నిర్మించాలి

**- ఎస్ఎఫ్ఐ**



**చౌటుప్పల్ ఆగస్టు 3 వార్తా వేదిక సూర్య:** చౌటుప్పల్ మండలంలోని మోడల్ స్కూల్ నుండి చౌటుప్పల్ హైవే వరకు సీసీ రోడ్డు నిర్మిస్తామని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ చౌటుప్పల్ మండల కమిటీ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి తిగుళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే రెండుసార్లు ప్రత్యక్షంగా మోడల్ స్కూల్‌ను పరిశీలించినప్పటికీ ఇప్పటి వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం కాకపోవడం విచారకరమన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా విద్యార్థులు ఎదుర్కొంటున్న ఈ సమస్యను సంబంధిత అధికారులు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. ముఖ్యంగా వర్షాకాలంలో మట్టి రోడ్డు పూర్తిగా బురదమయంగా మారి విద్యార్థులు జారి పడే ప్రమాదం ఏర్పడుతోందని, ప్రతిరోజూ పాఠశాలకు వెళ్లడం తీవ్ర ఇబ్బందిగా మారిందన్నారు. ఈ రహదారి విద్యార్థుల ప్రాణాలకు ముప్పుగా మారినప్పటికీ అధికారులు స్పందించకపోవడం బాధ్యతారాహిత్యానికి నిదర్శనమని అన్నారు. కాబట్టి అధికారులు మొండి నిద్ర వీడి, ఎమ్మెల్యే ఇచ్చిన హామీని అమలు చేస్తూ మోడల్ స్కూల్ నుండి చౌటుప్పల్ హైవే వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులను తక్షణమే ప్రారంభించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేసింది. లేనిపక్షంలో విద్యార్థులతో కలిసి మరింత ఉధృతంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు ఇరిగి వరుణ్ తేజ్ మండల నాయకుల పోలేపల్లి మల్లేష్, సర్వే అరవింద్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**